Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 17 | సంచిక: 8 | కరీంనగర్ | మంగళవారం 2 జూన్ 2026 | పేజీలు: 12 | వెల: 2.00


## నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు**

**- ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నేడు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ క్రమంలో

10లో

## మారేడుపల్లిలో యువకుడి దారుణ హత్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : సికింద్రాబాద్ పరిధి మారేడుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో దారుణ హత్య జరిగింది. శ్రావణ్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన మద్యం మత్తులో జరిగిన ఘర్షణగా పోలీసులు చెప్పారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రావణ్ తన స్నేహితులతో కలిసి ఆదివారం రాత్రి మద్యం తాగాడు. అయితే నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ విషయంలో వారు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న మరో యువకుడు కత్తితో శ్రావణ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శ్రావణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.




# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే-ఐజేయు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, జూన్ 01: జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే -ఐజేయు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావఝుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కలెక్టర్‌తో మాట్లాడుతూ పెద్ద, మధ్య, చిన్న తరగతి పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియాకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మండల రిపోర్టర్లందరికీ సీఎ సర్టిఫికెట్ తో ఎటువంటి సంబంధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్ వంటి ప్రతిష్టాత్మక రంగాలు ఉండటంతో పాటు మూడు మండలాలు విస్తరించి ఉన్నాయని, ఈ నేపథ్యంలో అక్కడ ప్రధాన పత్రికలకు రాత్రింబవళు శ్రమిస్తున్న 9 మంది ప్రతినిధులకూ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడం ఎంతో అవసరమని కలెక్టర్ కు వివరించారు. మొదటి విడతలో కమిటీ ఆమోదించినప్పటికీ కొందరు నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను పక్కన పెట్టారని, వారి వివరాలపై మరొకసారి క్షుణ్ణంగా పరిశీలన జరిపి కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రింట్ అయ్యి వివిధ కారణాలతో



హోల్డ్‌లో పెట్టిన అక్రిడిటేషన్ కార్డులను సైతం వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రింట్ మీడియాలో నియోజకవర్గ స్థాయి కార్డులను తొలగించడం వల్ల రిపోర్టర్లంతా ప్రస్తుతం మండల స్థాయి కార్డులు పొందాల్సి వస్తోందని, వారందరికీ ప్రయాణ ఇబ్బందులు కలగకుండా స్టేట్ బస్ పాస్ లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల రక్షణకు, సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కలెక్టర్ ను కోరారు. సంఘం నాయకుల విజ్ఞప్తిపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్పందించారు. వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి.కె.శ్రీనివాస్, సామల హరికృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల విద్యాసాగర్ రావు, ఆకుల రమేష్, జిల్లా నాయకులు తగరం రాజు, ముత్యాల నర్సయ్య, కొమురవెల్లి భాస్కర్, గాదె బాలయ్య, మృత్యుంజయ, కొండ లింగమూర్తి, తిరుమల సురేష్, ముఖేష్, జైపాల్, మోదుంపల్లి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

**అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 1 : పినపాక నియోజకవర్గ రైతులకు సాగునీటి ప్రయోజనాలు త్వరగా అందేలా మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను జూలై నెలాఖరులోపు పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూన్ నాటికి పూర్తికావాల్సిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తి చేసి రైతులకు సాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పినపాక నియోజకవర్గ రైతులే సీతారామ ఎత్తిపోతల పథకం కోసం తొలుత భూములు అందించారని గుర్తుచేసిన మంత్రి, ఈ ప్రాజెక్టు ద్వారా మొదటగా పినపాక రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సాగునీటి వసతుల విస్తరణ ద్వారా వ్యవసాయాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఇప్పటివరకు సుమారు రూ.10 వేల కోట్లు వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో రైతులకు ప్రయోజనం



చేకూర్చాలంటే మరో రూ.9 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చొరవతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే రూ.4 వేల కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేస్తే వచ్చే ఏడాది నాటికి పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతమ్మసాగర్ ప్రాజెక్టు విషయంలో సుప్రీంకోర్టు అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రాజెక్టు పూర్తయితే 38 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని విస్తారమైన ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను ప్రారంభ స్థానం నుంచి చివరి వరకు పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాలువల్లో మట్టి పేరుకుపోయిన ప్రాంతాలు, జారిన గట్లు లేదా ఇతర అవరోధాలను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వర్షాకాలానికి ముందే కాలువలను సిద్ధం చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి సంధ్యా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- మంత్రి దామోదర్ రాజ నర్సింహ - అట్టహాసంగా 05 ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, జూన్ 01 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం మెదక్ జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసిన నేపథ్యంలో,ప్రభుత్వ తోడ్పాటుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. ఇందులో భాగంగానే రేగోడు మండలం గజవాడ గ్రామంలో పర్యటించిన మంత్రివర్యులకు గజవాడ గ్రామ ప్రజలు అశేష జనవాహినిలో భాజా భజంత్రీలతో బాణాసంచా కాల్చి గ్రామ ప్రజలున మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు.ముందుగా మంత్రి ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన అనంతరం మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు.మండలం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాల్లో భాగంగా 05 ఇండ్ల లబ్ధిదారుచే తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,సర్పంచ్ సరోజిని కిషన్ ఇందిరమ్మ గృహాలను ప్రారంభించి గృహ ప్రవేశం చేయించారు. లబ్ధిదారులు.సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రంగురంగుల పూలతో, మామిడి తోరణాలు అందమైన రంగవల్లులతో ఇందిరమ్మ ఇళ్లను చూడచక్కని రీతిలో లబ్ధిదారులు ముస్తాబు చేసుకుని తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు.సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అత్యంత చేరువ చేయడంలో ముందు చూపుతో వ్యవహరిస్తుందన్నారు. పేదవాడికి సొంత ఇంటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో ఇందిరమ్మ గృవాల నిర్మించి వాటిని ప్రారంభించి పేదవారికి అందిస్తుందన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.12 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ రూ.10 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ మహిళా సమైక్య భవనం ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు.మెదక్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోనూ ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను ప్రజాప్రతినిధులు, ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ నరసింహులు,ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న జరిగే సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలి

**టీబీజీకేఎస్ శ్రేణులకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని, జూన్ 1 : మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ జూలై 7న రామగుండంలో నిర్వహించనున్న సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని యూనియన్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సదస్సుకు భారీ సంఖ్యలో కార్మికులను సమీకరించాలని సూచించారు. సోమవారం గోదావరిఖనిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన, సదస్సు ఏర్పాట్లపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన యువతకు సంస్థ ప్రస్తుత పరిస్థితులపై అవగాహన కల్పించడంతో పాటు, కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలు, అనారోగ్యంతో ఉన్న కార్మికులు, సీనియర్ ఉద్యోగులకు మెడికల్ బోర్డు ఏర్పాటు అవసరాన్ని వివరించేందుకు ఈ సదస్సు వేదిక కానుందని తెలిపారు. అలాగే గత ఎన్నికల్లో గుర్తింపు సంఘాలుగా ఎన్నికైన యూనియన్లు, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ అంశాలపై కార్మికులను చైతన్యవంతం చేయడమే సదస్సు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి గని, ప్రతి విభాగంలో కార్మికులను ప్రత్యక్షంగా కలిసి సదస్సు



లక్ష్యాలను వివరించాలని సూచించారు. ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో కార్మికులను సమీకరించి సింగరేణి పరిరక్షణ అవసరంపై చైతన్యం తీసుకురావాలని కోరారు. దీంతో సింగరేణి పరిరక్షణతో పాటు టీబీజీకేఎస్ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రాంమూర్తి, జనరల్ సెక్రటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, కేంద్ర కోశాధికారి చెల్పూరి సతీష్‌తో పాటు పలువురుయూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 16 నెలలుగా నివేదిక ఇవ్వని "డిపివో" చీకోటి మదన్ మోహన్

**- రాష్ట్ర కమీషనర్ ఆదేశాలు భే ఖాతర్..- చర్య కోసం జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, జూన్ 01 : జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ 16 నెలలుగా నివేదిక ఇవ్వక జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో కోరుట్లకు చెందిన చుక్క గంగారాజం పిర్యాదు చేశారు. 2025 సెప్టెంబర్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ జారీ చేసిన ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారి భే ఖాతర్చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..కోరుట్ల మండలంలోని అయిలాపూర్ పంచాయతీ కార్యదర్శిపై 2025 మార్చి 03,న జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కోరుట్ల ఎంపివో విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సంజాయిషీ స్వీకరించిన డిపివో చట్ట పరమైన చర్యకై జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ నేటి వరకూ ఎలాంటి నివేదిక సమర్పించ కాలయాపన చేస్తున్నారని చుక్క గంగారాజం తెలిపారు. అనేక మార్లు పిర్యాదులు చేస్తూ ప్రత్యక్షంగా డిపోవోను కలిసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిపివో చేస్తున్న కాలయాపనపై తనకు పలు అనుమానాలు కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఇచ్చిన పిర్యాదులో చుక్క గంగారాజం పేర్కొన్నారు.



# ఉత్పత్తి, సంక్షేమంలో ఆర్జీ-1 ప్రగతి

**- కార్యక్రమాల వివరాల వెల్లడి**

**- తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



గోదావరిఖని టౌన్, జూన్ 01: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం స్థానిక జీఎం కాలనీ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా జీడీకే-1 సిఎస్పీకి చెందిన కన్వేయర్ ఆపరేటర్ జంగేటి సమ్మయ్య, జీడీకే కోల్ మైన్ (2,2ఏ,5)కు చెందిన ఈపీ ఆపరేటర్ చాట్ల చంద్ర మోహన్ లను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. మే నెలలో ఏరియా 3.71 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.38 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి 91 శాతం, 26 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 24.58 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించి 95 శాతం ప్రగతి సాధించినట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం, లాభనష్టాలు, యంత్రాల వినియోగంపై ఉద్యోగులు, గుర్తింపు సంఘాల ప్రతినిధులు, మీడియా మిత్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సీఎండీ సూచనల మేరకు ఉత్పత్తి పెంపు, వ్యయ నియంత్రణ, కార్మిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. క్వార్టర్ల కౌన్సెలింగ్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరుకావాలని సూచించారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. అలాగే నిఖిల్, డెక్కన్ ఆసుపత్రుల సహకారంతో నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరంలో 208 మంది లబ్దిదారులు సేవలు పొందినట్లు వెల్లడించారు. జీవీటీసీ ఆవరణలో డాక్టర్ సాహితీ రెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గాలి వానకు నేలకొరిగిన 80 ఏళ్ల వయస్సు గల భారీ వృక్షాన్ని శాస్త్రీయ పద్ధతిలో తరలించి సెంట్రల్ నర్సరీ సమీపంలో సంరక్షించినట్లు అధికారులు తెలిపారు.



# సమస్యలు విని.. పరిష్కారానికి ఆదేశించి..

**- ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి**

**- కలెక్టర్ చిత్ర మిశ్రా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, జూన్ 01: ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా, మొత్తం 188 దరఖాస్తులు అందాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో నిబంధనల మేరకు దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త, ఎన్‌హెచ్ఆర్సీ, కోర్టు కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై మాట్లాడిన కలెక్టర్ చిత్రా మిశ్రా, వరదలు, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సేవలు అందించేందుకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వం పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ వేడుకలు వైభవంగా నిర్వహించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, జూన్ 01 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావానికి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని కలెక్టర్‌తెలిపారు.ఉదయం 7.50 గంటలకు గౌరవ వందనం, అమరవీరులకు నివాళులర్పణ, ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతం, తెలంగాణ గీతాలాపన, పరేడ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం ముఖ్య అతిథి సందేశం, ప్రశంసాపత్రాల ప్రదానం ఉంటాయని పేర్కొన్నారు. సౌండ్ సిస్టమ్, విద్యుత్ సరఫరా, డయాస్, టెంట్లు, బ్యారికేడ్లు తదితర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రామ్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరా అధికారులు శ్రీనాథ్, శ్రీకాంత్, ఆర్డీవో బి.గంగయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, తహసీల్దార్ రాజయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష

**- ప్రాధాన్యతా పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



పెద్దపల్లి, జూన్ 01 :గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి, మౌలిక వసతుల పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండోమెంట్స్ శాఖ విడుదల చేసిన నిధుల నేపథ్యంలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించిన నిధులతో చేపట్టాల్సిన పనుల అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదాల కోసం త్వరితగతిన పంపించాలని ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన రహదారులు, ఘాట్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ భావ్‌సింగ్, ఎండోమెం ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రియ, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 17 | సంచిక: 8 | కరీంనగర్ | మంగళవారం 2 జూన్ 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**- అమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం**

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

వాషింగ్టన్, జూన్ 1 : శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా పట్టివేత

**- 11మంది నిర్వాహకుల అరెస్ట్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 :తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సీఐడీ చీఫ్ చారు సిన్హా ఆధ్వర్యంలో కీలక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భారీ నెట్‌వర్క్ కార్యకలపాలను బట్టబయలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ మాఫియాపై చేపట్టిన ఈ చర్యల్లో మొత్తం 11 మంది నిర్వాహకులను అధికారులు అరెస్టు చేశారు. వీరిలో తెలంగాణకు చెందినవారితో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు కూడా ఉ

10 లో





# గుడిసె లేని జిల్లాను చూడాలి



- రాష్ట్రంలో పేదోడి ప్రభుత్వం నడుస్తుంది
- ప్రతి పేదవాడి ఆత్మగౌరవాన్ని కాపాడుతాం
- సొంతింటి కల నెరవేరుస్తాం
- మొక్కవోని దీక్షతో ప్రజా సమస్యల పరిష్కారం
- మహా సిఎంకు తెలంగాణ అంటే చిన్నచూపు
- తుమ్మిడిహట్టి గురించి లేఖ రాస్తే స్పందనేదీ
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, జూన్ 1 : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేదోడి ప్రభుత్వం నడుస్తుందని, గుడిసెలు లేని ఉమ్మడి ఆదిలాబాద్ కోసం కృషి చేస్తానని, గుడిసె లేని జిల్లాను చూడాలని అనుకుంటున్నా అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రెబ్బెన మండలం కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, దనసరి అనసూయ (సీతక్క), సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్ పర్సన్ ,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, పెద్దపెల్లిపార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్,



సిర్పూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోరాటాల పురిటి గడ్డ అని, జల్-జంగల్-జమీన్ నినాదంతో కొమురం భీం చేసిన పోరాటం ఆదర్శంగా నిలిచిందని, అమరవీరుల సాక్షిగా ఆదివాసీల సంక్షేమం,

10 లో

# బాల్కపై ఆస్తుల విధ్వంసం కేసు



**- నదీజలాలపై రాజీ లేకుండా చూడాలి - మనవాటా మనకు దక్కేలు చర్యలు ఉండాలి - అంతరాష్ట్ర జలాలను డ్యామ్‌ల వారీగా విడుదలకు చర్చించాలి -వర్షాకాలంలోపు డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి - పంట మార్పిడి.. పంటల వైవిధ్యతపై రైతులకు అవగాహనకల్పించాలి... - హైదరాబాద్ నగరంలోవాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి - తాగు నీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తవద్దు... - సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో సాగాలి - వర్షాకాల సన్నద్ధత సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయనివాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరిజలాల్లోమన వాటా జలాలు దక్కేలాచూడాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్రజలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందిం చాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సోమవారం సమీక్షనిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జలవిద్యుదత్పత్తికే మహారాష్ట్రవినియోగి స్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరినది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి

10 లో

## ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం**

**- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్1 : రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు.

## తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

**- హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ? - తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా - బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్ - మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సిద్దిపేట, జూన్ 1 : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.



తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని

10 లో

## బాల్కసుమన్‌పై ఆస్తుల విధ్వంసం కేసు

**- సెక్షన్ చెల్లదన్న నాంపల్లి కోర్టు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, జూన్ 1 : సింగరేణి కార్యాలయంపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్టయిన బాల్క సుమన్ వ్యవహారంలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. అతడిపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం సెక్షన్ వర్తించదని నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది. బాల్క సుమన్‌పై కేసులో 2 సెక్షన్లు మాత్రమే వర్తిస్తాయని కోర్టు వెల్లడించింది. అతడిపై నమోదు చేసిన మిగిలిన సెక్షన్లను నాంపల్లి కోర్టు తొలగించింది. బాల్క సుమన్ పై నమోదైన కేసు నేపథ్యంలో సోమవారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. సుమన్ రిమాండ్ రిజక్ట్ కోరుతూ మెమోను దాఖలు చేశారు. మే 26వ తేదీన తెలంగాణ భవన్‌లో టీబీజీకేఎస్ సమావేశం లో బాల్క సుమన్ మాట్లాడుతూ.. నాంపల్లిలోని సింగరేణి భవన్‌తో పాటు మందమర్రిలోని సింగరేణి జీఎం కార్యాలయంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సింగరేణి భవన్

10 లో

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై,

10 లో

తెలుగు రాష్ట్రాల మధ్య

## వైషమ్యాలకు కుట్ర

**- బీఆర్‌ఎస్‌పై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు అయిన తర్వాత తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతోందంటూ బీఆర్‌ఎస్ పార్టీపై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ

10 లో



## ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

**- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే**

**- ఇక్కడ వేలు పెడతా... గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం...**

**- పవన్ కళ్యాణ్‌కు టిఆర్‌ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్1 : ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్‌ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడి

10 లో



## రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

**వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి ఆకాశాన్ని తాకాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన భూముల వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర పలికింది. దీంతో ఐటీ కారిడార్‌లో భూములకు ఉన్న భారీ డిమాండ్ మరోసారి స్పష్టమైంది. తాజాగా టీజీఐఐసీ 5.09 ఎకరాల భూమిని వేలానికి పెట్టగా, ఈ వేలం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఐటీ, వాణిజ్య రంగాల విస్తరణతో ఈ ప్రాంతంలో భూముల విలువలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, కేవలం రెండు రోజుల క్రితమే

10 లో

# పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

**నేటి నవనిర్మాణ సభకు అనుమతి నిరాకరణ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : జనసేనాని,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలంగాణ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన జనసేన నవనిర్మాణ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా జనసేన సభకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కోర్టును ఆశ్రయించారు జనసేన నేతలు. నవనిర్మాణ సభకు కోర్టులో అనుమతి లభిస్తుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

## తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగం డంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రైవేటు విద్యారంగం, వైద్యరంగం మాఫియా లా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరిం చడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఅ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణ లో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫి యా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతు న్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందిం చాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీ తిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదర గొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పది న్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్పుగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడు తున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్య లు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధా న్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవా లంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు గా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటి పై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

# మానవీయ తెలంగాణ ప్రజల ఆకాంక్ష










తొలిదశ(1969) ఉద్యమంలో అప్పటి తెలంగాణ ప్రజాసమితికి అనుబంధంగా ఉద్యమించిన తెలంగాణ విద్యార్థి సమితికి హుజూరా బాద్ పాత తాలూకా కార్యదర్శిగా క్రియాశీలంగా పనిచేసి మూడు పర్యాయాలు జైలు జీవితాన్ని గడిపాను.

మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా 1990 అనంతర కాలంలో కొనసాగిన, తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి, తెలంగాణ జనసభ లో క్రియాశీల కార్యకర్తగా పనిచేశాను. 2004లో ప్రొ.ఎం. కోదండరాం అధ్యక్షతన ఏర్పడిన తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా పదేళ్లపాటు పనిచేశాను. 2009 నుండి తెలంగాణ జెఎసి హుజురాబాద్ ప్రాంత చైర్మన్‌గా అక్కడి ఉద్యమాలకు నాయకత్వా న్ని అందించే అవకాశం కలిగింది. యాభై ఏడేళ్ల నిరంతర ప్రజా పోరాటాల ఫలితంగా 2,జూన్ 2014న తెలంగాణ ఆవిర్భావం రోజున సబ్బండ వర్గాల ప్రజల సంతోషాలకు అవధులు లేవు... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్ళ సుదీర్ఘ కాలం గడిచిపోయింది. ఈ పన్నెండేళ్ల లో స్వరాష్ట్రంలోని పాలన గురించి సమీక్షించుకోడం తెలంగాణ తొలి, మలిదశల ఉద్యమకారునిగా నా బాధ్యతగా భావిస్తున్నాను...

నిజాంరాచరికవ్యవస్థకు,అందులో భాగంగా కొనసాగిన భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటకాలం నుండే తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజల్లో పురుడుపోసుకున్న "సమానత్వం" అన్న ఆకాంక్ష ఇప్పటివరకు సజీవంగానే వున్నదని, ఇక ముందు కూడా వుంటుందని చెప్పడంలో అతిశయోక్తి ఎంత మాత్రం లేదు. ఈ నేపథ్యం నుండే తొలి, మలిదశల ఉద్యమాలకు అన్నివర్గాల ప్రజలు తమ సంపూర్ణ భాగస్వామ్యాన్ని అందించారు. తెలంగాణ లోని సంపదపై సమాన హక్కులతో పాటు స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలతో ప్రజాస్వామికంగా జీవించే హక్కుకూడా ఉండాలన్నదే స్థూలంగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష. ప్రజల ఆకాంక్షలు పూర్తిగా రాజ్యాంగబద్ధమైనవి కూడా...

పన్నెండేళ్ళ తెలంగాణ స్వయం పాలన ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా కొనసాగుతుంది.అన్ని రాజకీయపార్టీలు కూడా ప్రజల మనోభావాలకు భిన్నంగా వ్యవహరిస్తూ వారిని కేవలం ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు మాత్రమే ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజల ఆకాంక్షలను పక్కనబెట్టి,మునుపెన్నడూ లేనివిధంగా పాలక,ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు,ప్రత్యారోపణలు చేసుకోవడం ఇందుకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా లభించిన వాక్ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను, నిరసన తెలిపే హక్కును ఈ పన్నెండేళ్ళ కాలంలో పాలకులు నిరంకుశంగా తొక్కిపడేస్తున్నారు.. విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమౌతుందనేది అన్నిపార్టీలకు చెందిన పాలకులకు తెలియంది కాదు. విద్యను, వైద్యాన్ని పూర్తిగా ప్రజాపరం చేయా లన్న తెలంగాణ ప్రజల ఆకాంక్షను పాలకులు తుంగలో తొక్కుతు న్నారు. కనీసం విద్యారంగంలో కామన్ స్కూల్ విద్యావిధాన్ని అమలు చేసి, కేజి నుండి పిజి వరకు అందరికి ఉచిత విద్యను అందు బాటులోకి తీసుకు రావడంలోను, అలాగే వైద్యాన్ని పూర్తిగా ప్రైవేట్ రంగానికి అప్పగించి అత్యధిక జనాభాకు ప్రభుత్వ పరంగా కనీస వై ద్యాన్ని అందించడలోను పన్నెండేళ్ళ స్వయం పాలన పూర్తిగా విఫల మైంది.

బడా పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన ప్రాధాన్యత, మధ్య చిన్న తరగతి పరిశ్రలకు లభించడం లేదు. మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించకపోవడం వల్ల నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగింది. అలాగే కులవృత్తుల బోర్డులను ఏర్పాటు చేసి, కుల వృత్తులకు ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందించడంలోను, కులవృత్తుల మధ్య సమన్వయాన్ని సాధించడంలోను. అర్హులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలోను పాలకుల వైఫల్యం మనకు పన్నెండేళ్ళ స్వయం పాలన అనుభవాలు మనకు స్పష్టంగా కనిపిస్తు న్నాయి... అలాగే తెలంగాణ లోని సహజ వనరుల దోపిడీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగించినట్టుగానే మన పన్నెండేళ్ళ పాలనలో కూడా కొనసాగడం గమానర్హం.

సహజ వనరులైన ఇసుక, గ్రానైట్, అటవీ సంపద దోపిడీని దళారులు యధేచ్ఛాగా కొనసాగిస్తుండటం అత్యంత విషాదకరం... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అతి ముఖ్యమైన వ్యవసాయ రంగంలో తెలంగాణ కౌలు రైతాంగం నరకాయాతనను అనుభవిం చింది. సన్నకారు,చిన్న కారు రైతాంగం అనేక కష్టాలను ఎదుర్కొ న్నారు. రైతుకూలీల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుత పన్నెండేళ్ళ స్వయం పాలనలో అందుకు భిన్నంగా ఏమీ మారలేదు. గ్రామాల వారీగా రైతు సహకార సంఘాల ఏర్పాటులో పాలకుల నిర్లక్ష్యం కన్పించింది. అనుక్షణం వస్తున్న శాస్త్ర,సాంకేతిక పద్ధతుల్లో రైతాంగాన్ని చైతన్యపరిచి,తదుగుణంగా రైతాంగానికి వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసే విధానాన్ని పాలకులు గాలికొదిలేశారు. భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీ చేసే అంశంలోను పూర్తిగా వైఫల్యం కన్పించింది. రైతుబంధు పేర భూస్వాములే ప్రయో జనం పొందారు.

వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంచడం, రైతు బంధు, దళిత బంధు, రైతుభరోసా, రైతురుణమాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి పథకాలతో ఈ పన్నెండేళ్ళ రెండు రాజకీయ పార్టీల పాలనలో కొనసాగిన, కొనసాగుతున్న అభివృద్ధి. ఇవ్వన్నీ కూడా తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలకు పరిష్కారం కావని తేలిపోయింది.

ఆకర్షణీయమైన నినాదాలతో తొమ్మిదిన్నరేళ్ల పాటు కొనసాగిన స్వయం పాలన మానవీయ తెలంగాణ నిర్మాణంలో నిర్ద్వందంగా వైఫల్యం చెందింది.అదే బాటలో రెండున్నరేళ్ల ప్రస్తుత ప్రభుత్వ విధానాలు కూడా కొనసాగుతున్నాయన్న చర్చ విస్తృతంగా జరుగుతుంది.

ఏ పార్టీ ప్రభుత్వమైనా బాధ్యతలను విస్మరించి పరిపాలన కొనసాగిస్తే, అనేక దశాబ్దాల పోరాట చరిత్ర కలిగిన తెలంగాణ ప్రజలకు ఎవరి దగ్గరనుండి పాఠాలు నేర్చుకోవలసిన అవసరం ఉండదని అన్ని రాజకీయ పార్టీలు,ముఖ్యంగా పాలకులు గమనించవలసిన అవసరం ఉంది. ఏ వ్యవస్థలోనైనా ప్రజలే ప్రపంచ చరిత్రను నిర్మించారన్న చారిత్రిక సత్యాన్ని మనం గుర్తు చేసుకోవలసిన రోజు ఇది... అమర వీరులకు జోహార్లు...

### ఉద్యమ కవితా సంకలనం "జమ్మి ఆకు"




మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 2008 లో వెలువడిన మొట్టమొదటి క వితా సంకలనం'' జమ్మి ఆకు.'' తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు భావజాల వ్యాప్తిలో భాగంగా తెలంగాణ విద్యావంతుల వేదిక, హుజూరాబాద్ డివిజన్ ఈ కవితా సంచికను ప్రచురించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన 41 మంది కవులు రాసిన తెలంగాణ ఉద్యమ కవితలు ఈ సంకలనంలో చోటుచేసుకున్నసాయి. ఈ కవితా సంకలనానికి విప్లవ రచయిత వరవరరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు ప్రొ.ఎం.కోదండరాం, తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు అల్లం నారాయణ, తెలంగాణ రచయితల వేదిక కార్యదర్శి జూలూరి గౌరీశంకర్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి సమ్మ య్యలు ముందుమాటలు రాసారు. టివివి హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు పల్కల ఈశ్వర్ రెడ్డి నివేదిక రాసారు. విప్లవ రచయిత వరవరరావు ఈ సంకలనానికి "జమ్మి ఆకు"అని నామకరణం చేశారు. ఇందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, రచయితలు తాడిగిరి పోతరాజు, అల్లం నారాయణ, డా.నలి మెల భాస్కర్,అల్లం వీరయ్య, అన్నవరం దేవేందర్,తైదల అంజయ్య, జూకంటి జగన్నాథం, ఆడెపు లక్ష్మణ్, పిట్టల రవీందర్, డా.కాలువ మల్లయ్య, మద్దికుంట లక్ష్మన్, గాజోజు నాగభూషణం, డా. విప్లవ్ దత్ శుక్లా, బూర్ల వెంకటేశ్వర్లు, డా.గోపు లింగారెడ్డి, డా.సబ్బని లక్ష్మీనారాయణ, వీరగోని పెంటయ్య, సంకేపల్లి నాగేంద్ర శర్మ, ఎర్రోజు వెంకటేశ్వర్లు, వజ్జుల శివకుమార్, మాడిశెట్టి గోపాల్, వడ్డేపల్లి మల్లేశం, ఆవునూరి సమ్మయ్య, ముక్కెర రాజు, రావుల పుల్లాచారిలతో పాటు మరి కొంతమంది కవితలు రాసారు.జమ్మి ఆకు కవితా సంకలనానికి సంపాదకులుగా ఆవునూరి సమ్మయ్య, విప్లవ్ దత్ శుక్లా,సహా సంపాదకులుగా ముక్కెర రాజు, పల్కల ఈశ్వర్ రెడ్డి, సమన్వయకర్తలుగా వంగల హాసన్మంత్ గౌడ్, జున్నోజు రవీందర్, ఇమ్మడి సంపత్ కుమార్‌లు వ్యవహరిం చారు. కవితా సంకలనం ముఖ చిత్రాన్ని అన్నవరం శ్రీనివాస్ అందించారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ ప్రజల ఉద్యమ చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుంది "జమ్మి ఆకు " కవితా సంకలనం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఒక జ్ఞాపకం...

**–ఆవునూరి సమ్మయ్య,**
**తొలి, మలిదశల తెలంగాణ ఉద్యమకారుడు.**

# కేసిఆర్ పాలన సాఫల్యాలు... వైఫల్యాలు...

## జూన్ 2... తెలంగాణ తొలి సీఎంగా కేసిఆర్ ప్రమాణ స్వీకారం చేసిన దినం



## తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా



రామకిష్టయ్య సంగన భట్ల
9440595494

తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 2014 జూన్ 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. ఆ నేపథ్యాన్ని ఒక్కసారి మననం చేసుకుందాం.

నిజాం నిరంకుశ పాలన నుండి 1948లో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమైనా, 1953లో మద్రాసు నుండి ఆంధ్రరాష్ట్రం విడివడినా, ఉమ్మడి రాష్ట్రంలోని సమస్త వనరులు తరలించ బడతా యన్న తెలంగాణ ప్రాంతీయుల అభిప్రాయాలను కాలరాచిన ఫలితంగా, 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి స్వార్థ రాజకీయ పాలకుల కారణంగా తెలంగాణకు అడుగడుగునా అన్ని రంగాలలో తీరని అన్యాయమే జరిగింది. ఫలితంగా 1852లో నాన్ ముల్కీ గోబ్యాక్, 1969లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచాయి. రాష్ట్రపతి ఉత్తర్వులు, పెద్ద మనుషుల ఒప్పందాలు, ఆంధ్ర ప్రాంతీయులను ఉద్యోగాలలో వెనక్కు పంపే జీఓ 38, తెలంగాణ ఎన్టీవో పోరాట ఫలితమైన జీవో 610 అమలు కానే లేదు. ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే అన్నింటికీ పరిష్కార మార్గమని ప్రత్యామ్నాయం లేదని భావిస్తున్న తరుణంలో, కేసీఆర్ నేతృత్వంలో తెరాస ఉద్యమ పార్టీగా ఆవిర్భవిం చింది. బాలారిష్టాలు, ఆటుపోట్లకు వెరవక, ఎన్ని అడ్డంకులెదురైనా కేసీఆర్ మాటల్లో "గమ్యాన్ని ముద్దాడే వరకు విశ్రమించని ఉద్యమాన్ని" కేసిఆర్ భుజ స్కంధాలపై మోసారు. సకల జనుల సమ్మె వరకు అనేకానేక ఘట్టాలకు తెర లేపారు. మరణ శాసనం రాసుకునే వరకు వెళ్ళి, జీవితాన్ని ఫణంగా పెట్టి ఆమరణ దీక్షకు పూనుకుని, ఢిల్లీ పెద్దలను కదిలించి, వారిపై ఒత్తిడిని పెంచారు. చివరకు రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష నెరవేర్చుటకు కారణ భూతులైనారు. కేసీఆర్ భాష, యాస, వివిధ అంశాలపై ఆయనకు గల సాధికారతలు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టేలా చేశాయి. ఉద్యమ కాలంలో విశ్రాంత సమయాలను సద్వినియోగ పరుచుకుని, వివిధ రంగాలలో నిష్ణాతులతో కేసీఆర్ అపారమైన అవగాహన పొందారు. వీటిని జోడించి బంగారు తెలంగాణ బాటలో ప్రభుత్వాన్ని నడిపేందుకు కంకణధారి యైనారు. ఆమరణ దీక్షా సమయంలో వివిధ సందర్భాలలో రాజీనా మాలు చేయించి, ఉప ఎన్నికలను ఆహ్వానిం చడంలో, ఎందరు అభిప్రా య బేధాలతో పార్టీని వీడినా వెరవక, ముందుకు సాగిన కేసిఆర్ మొండి వైఖరి, ఏదైనా సాధించగలరనే ప్రబల విశ్వాసం ప్రజలలో కలిగించింది. అందుకే నీళ్ళు, నిధులు, నియామకాలతో సహా కేసీఆర్ నేతృత్వంలో అన్నీ సాధ్యమనే భావన తెలంగాణ వాసుల్లో కలిగింది. అన్ని సమస్యల నుంచి విముక్తి ప్రదాతగా కేసీఆర్ ను ప్రజలు భావించి ఎన్నికలలో తిరుగులేని మద్దతు పలికారు. ఎవరి సాయం అక్కర లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతగా ప్రజలు ఆయనకు మద్దతిచ్చారు. అధికారం "హస్తానికి గతమై తెరాసకు హస్తగతమయ్యాక", ప్రభుత్వాధినేతగా దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సామాజిక, వైయక్తిక ప్రాయోజిత కార్యక్రమాలకు అంకుర్పణ చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పూర్తి స్థాయిలో అనుకూలించదని తెలిసి, రెండవసారి ఎన్నికల్లో అభివృద్ధి మంత్రం ప్రధానంగా పఠించి, ఆశించిన దానికన్నా, అధిక స్థానాలను కైవసం చేసుకుని, తనకు, తన పార్టీకి రాష్ట్రంలో తిరుగు లేదని నిరూపించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలూ చేపట్టారు.

నాణానికి బొమ్మా, బొరుసూ ఉన్నట్లే పాలనకు మరోకోణం కూడా చూడాల్సి ఉంది. ఉద్యమ పార్టీ రాజకీయ పార్టీగా రూపాం తరం చెందగా, అన్ని పార్టీల బాటలోనే తాత్కాలిక అవసరాలు, ప్రయోజనాల కోసం ఉద్యమానికి సంబంధం లేని వారిని పార్టీలో చేర్చుకోవడాలు, అధికారాలు కట్టబెట్టడాలు, తెరాస ఆవిర్భావం నుండి అంకిత భావంతో పనిచేసిన, జెండాలు మోసిన వారికి మింగుడు పడని అంశంగా మారింది. సమర్థత కొలమానం కాక పోగా, కొన్ని నిర్ణయాలు అపాత్రదానాలైనాయి. నీళ్ళు, నిధులు మాట ఎలా ఉన్నా నియామకాల విషయంలో ఆశావహులు చకోర పక్షుల్లా ఎదిరి చూశారు. ఉద్యమ కారులపై కేసులు ఇంకా ఎత్తి వేయబడనే లేదు. ఉద్యమకాల ఆసాంతం రోడుపైకి వచ్చి, పోరా టాలు సాగించిన ప్రైవేటు విద్యాసంస్థలు గడ్డు కాలాన్ని అనుభవిస్తు న్నాయి.కేంద్రంతో సమానంగా రాష్ట్ర ఉద్యోగుల వేతనాలు, ఉద్యో గుల పట్ల ఉదాసీన వైఖరి, స్థానిక సంస్థలకు అధికారాల బదలాయిం పు, రాజకీయ జోక్యం లేని ధార్మిక పరిషత్ ఏర్పాటు, సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు, పేదలకు ఇళ్ళు, భూపంపిణీలు, కేజీ టు పీజీ ఉచిత విద్య తదితర ఇంకా కొన్ని అంశాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. సెంటిమెంట్ కను మరుగై వేళ.. అభివృద్ధియే కొలమానంగా గత ఎన్నికలకు వెళ్ళి, తిరుగే లేని ఘన విజయం సాధించిన క్రమంలో, కేసీఆర్ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం ఇంకా సడల లేదని స్పష్టం అయింది. అయితే ఇటీవలి కాలంలో ప్రతిపక్షాల నేతల నోళ్లు మూయించడం పైనే ఎక్కువ దృష్టి నిలిపారు. స్వంత పార్టీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పాపాన పోలేదు. ప్రజా సంబంధాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఇష్టారాజ్యంగా అన్నీ తానై వ్యవహరిం చారు. ఎన్నికలలో టిక్కెట్ల కేటాయింపులో మితిమీరిన విశ్వాసాన్ని ప్రకటించారు. ఉమ్మడి పాలనకు ఇప్పటికి తేడా లేదనే కొందరి భావనలకు బలం చేకూరేలా చేశారు. పలు వర్గాల ప్రజల అసంతృ ప్తులను, అసహనా లను, అసమ్మతులను దూరం చేసేందుకు, ప్రజల మద్దతు చేజారి పోకుండా ఉండేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయ లేదు. ఫలితం అధికారాన్ని అలవోకగా కాంగ్రెస్ పార్టీకి అప్పగించారు.

**వ్యాసకర్త : సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.**

# "కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన సొంతింటి సంతోషం.. జీవితాంతం గుర్తుంచుకుంటాం"

## - కడుకుంట్లలో 22 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, జూన్ 1 : వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కలతో ఎదురుచూసిన నిరుపేద కుటుంబాలు గృహప్రవేశం సందర్భంగా భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యాయి. తమ కలను నిజం చేసిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశాయి. సోమవారం ఉదయం కడుకుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన 22 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తాము ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెలు, మట్టి ఇళ్లు, రేకుల షెడ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవించామని చెప్పారు. వర్షాలు కురిసినప్పుడు ఇంట్లో నీరు కారకుండా కవర్లు కప్పి పిల్లలను కాపాడుకున్న రోజులు గుర్తొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు ఇల్లు వస్తుందని ఆశించామని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం పదేళ్లుగా ఎదురుచూసినా ప్రయోజనం లేకపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల్లో కడుకుంట్ల గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళు మంజూరు చేయగా, అందులో 36 ఇళ్ల నిర్మాణం పూర్తైందని తెలిపారు. మిగిలిన 14 ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. వచ్చే ఏడాది నాటికి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి నిరుపేదల గృహనిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను నెరవేర్చుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలు అందజేశారు. తమ జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవికిరణ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, జూన్ 01 : ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వం

## - ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవతో రైతులకు ప్రతి గింజకు న్యాయం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హాజీపూర్, జూన్ 1 : మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల పరిధిలో గల నంగునూరు గుడిపేట గ్రామాలలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి మిల్లులకు తరలించినట్లు అధికారులు తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే సహాయ సహకారాలు,జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణతో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఖాళీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం ద్వారా రైతులకు సకాలంలో ఉపశమనం కల్పించారు. రైతులకు న్యాయమైన ధర అందించడంతో పాటు వారి కష్టానికి తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నమ్నూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో మొత్తం 128 మంది రైతుల నుంచి 18,624 బస్తాల ధాన్యం కొనుగోలు చేయగా, దాదాపు 7,449.60 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగింది.దీంతో కేంద్రంలోని ధాన్యం మొత్తం ఖాళీ అవడం జరిగింది.అలాగే గుడిపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో 151 మంది రైతుల నుంచి 22,000 బస్తాల ధాన్యం సేకరించగా, సుమారు 8,800 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది.



కేంద్రం పూర్తిగా ఖాళీ కావడంతో రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తమ ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించడంపై ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,మెప్మా సిఓ అరుణ,ఆర్పీలు లక్ష్మణ్,విజయ,పద్మ,ఓబిలు పద్మ ,మల్లేశ్వరి,పిడి సుభాష్, టిఎంసి చంద్రయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహాయ సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బీర్ల

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, జూన్ 1 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిరమ్మ ఇళ్లు" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమాల్లో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 6వ వార్డులో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ప్రారంభించారు. లబ్ధిదారులు రాహుల్-మాలతి, సుధగాని సంధ్య-నాగేష్ కుటుంబాల కొత్త ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేయించారు. అనంతరం వారికి పట్టుబట్టలు అందజేసి, పాలు పొంగించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.

# భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టాలి

## - మే నెలలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి-రవాణా, 95 శాతం ఓబి తొలగింపు
## - వర్షాకాలానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలి
## - భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, జూన్ 1 : సంస్థ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మే నెల ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడిస్తూ ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మే-2026 నెలకు నిర్దేశించిన 2.38 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 2.83 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా సాధించి 119 శాతం ప్రగతి నమోదు చేసినట్లు తెలిపారు. రోజువారీ సగటు ఉత్పత్తి 9,127 టన్నులుగా నమోదైందన్నారు. ఓబీ (ఓవర్‌బర్డెన్) తొలగింపు పనుల్లో కేటీకే ఓసీ-2 గనిలో 16.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 10.11 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 61 శాతం ప్రగతి నమోదు కాగా, కేటీకే ఓసీ-3 గనిలో 16 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 20.83 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 130 శాతం ప్రగతి నమోదు చేసినట్లు వివరించారు. మొత్తం 32.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 30.94 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 95 శాతం ప్రగతి నమోదైందన్నారు. జూన్-2026 నెలకు ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం 2.35 లక్షల టన్నులుగా నిర్ణయించగా, వార్షిక ఆపరేషన్ ప్రణాళిక (ఏఓపీ) ప్రకారం కేటీకే ఓసీ-2, కేటీకే ఓసీ-3 గనుల్లో 20.43 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. ఉత్పత్తి పెంపు లక్ష్యాల సాధనకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని జీఎం పిలుపునిచ్చారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎస్‌డీఎల్ యంత్రాల పనిగంటలను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, అందుకు తగిన ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించడం ద్వారా ఉత్పత్తి స్థాయిని మరింత పెంచవచ్చని పేర్కొన్న ఆయన, కార్మికులకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన పనితీరు సంస్థ అభివృద్ధికి కీలకమని స్పష్టం చేశారు. భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించిన జీఎం, ప్రతి ఉద్యోగి, కార్మికుడు వర్కింగ్ పర్మిట్‌తో పాటు అన్ని భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ద్వారానే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఓపెన్‌కాస్ట్ గనులు, బొగ్గు నిల్వ ప్రాంగణాలు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, పంపింగ్ వ్యవస్థలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైన్లను శుభ్రపరచడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో అదనపు మోటార్లు, పంపులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. బొగ్గు రవాణా మార్గాలను మరమ్మతు చేసి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని అత్యవసర ప్రతిస్పందన బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జీఎం స్పష్టం చేశారు. వర్షాకాలం మొత్తం ఉత్పత్తి, రవాణా వ్యవస్థలు సజావుగా కొనసాగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. దీంతో సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు నిరాటంకంగా సాధించడంతో పాటు వినియోగదారులకు బొగ్గు సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## - తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ స్నేహబరీష్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, జూన్ 01 : ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ పురుషోత్తం పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ స్నేహ శబరీష్ స్వయంగా వినతులను స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 02వ తేదీన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, వచ్చిన అతిథులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ల మొత్తం 142 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మే నెల 84 శాతం బొగ్గు ఉత్పత్తి

## - మణుగూరు, ఆర్జీటూ, బెల్లంపల్లి, సత్తుపల్లి ఏరియాల అద్భుత ప్రదర్శన - 53.82 లక్షల టన్నుల లక్ష్యానికి 45.09 లక్షల టన్నుల ఉత్పత్తి - 120 శాతం బొగ్గు ఉత్పత్తితో మొదటి స్థానంలో మణుగూరు ఏరియా - 24 శాతం బొగ్గు ఉత్పత్తితో చివరి స్థానంలో శ్రీరాంపూర్ ఏరియా.

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) 2026-27 ఆర్థిక సంవత్సరంలో బొగ్గుఉత్పత్తి లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగుతోంది. మే నెలలో మొత్తం 53.81 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 45.08 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 84 శాతం ప్రగతిని నమోదు చేసింది.ముఖ్యంగా మణుగూరు, అర్జీటూ, బెల్లంపల్లి, సత్తుపల్లి ఏరియాలు లక్ష్యానికి మించి ఉత్పత్తి సాధించి సంస్థ విజయానికి బలమైన మద్దతుగా నిలిచాయి. మే నెలలో మణుగూరు ఏరియా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. 9.55 లక్షలటన్నులలక్ష్యానికి గాను 11.42 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 120 శాతం ప్రగతిని నమోదు చేసింది. రామగుండం-2 ఏరియా 7.89 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 8.30లక్షల టన్నుల ఉత్పత్తితో 105 శాతం సాధించింది. బెల్లంపల్లి ఏరియా 3లక్షలటన్నుల లక్ష్యానికి 3.13 లక్షల టన్నుల ఉత్పత్తి చేసి 104 శాతం ప్రగతి సాధించగా, సత్తుపల్లి ఏరియా 13.40 లక్షల టన్నుల లక్ష్యానికి 13.94 లక్షల టన్నుల ఉత్పత్తితో 104 శాతం విజయాన్ని నమోదు చేసింది. అలాగే ఇల్లందు ఏరియా 2.60 లక్షల టన్నుల లక్ష్యానికి 1.63 లక్షల టన్నుల ఉత్పత్తితో 63 శాతం, కొత్తగూడెం ఏరియా 21,200 టన్నుల లక్ష్యానికి 14,100 టన్నుల ఉత్పత్తితో 67 శాతం ప్రగతిని నమోదు చేశాయి. ఇతర ఏరియాల విషయానికి వస్తే, మందమర్రి 55 శాతం, అర్జీత్రీ 50 శాతం, భూపాలపల్లి 49 శాతం, ఏపిఏ 44 శాతం, అర్జీవన్ 30శాతం, శ్రీరాంపూర్24శాతం మేర ఉత్పత్తి లక్ష్యాలను సాధించాయి. మే నెలలో వంద శాతానికి పైగా ఉత్పత్తి సాధించిన మణుగూరు, రామగుండం-2, బెల్లంపల్లి, సత్తుపల్లి ఏరియాలు సింగరేణి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పాయి. మిగిలిన ఏరియాల్లో కూడా ఉత్పత్తిని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు సంస్థ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అన్ని ఏరియాల్లో ఉత్పత్తి, రవాణా కార్యకలాపాలను వేగవంతం చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కార్మికుల సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# డాక్టర్ వూర నందగోపాల్ బాబుకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

## - చిదినేపల్లి గ్రామానికి దక్కిన అరుదైన గౌరవం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాటారం, జూన్ 1 : జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ వూర నందగోపాల్ బాబుకు ప్రతిష్ఠాత్మక "లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు" లభించడం పట్ల మండల ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మంలోని మమత డెంటల్ కాలేజీలో నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అసిస్ గుప్త చేతుల మీదుగా డాక్టర్ నందగోపాల్ బాబు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వైద్య రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. చిదినేపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు వూర కమల మనోహర్ రావు, సావిత్రి దేవి దంపతులు గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించేవారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. వారి సేవా స్ఫూర్తినే వారసత్వంగా అందిపుచ్చుకున్న డాక్టర్ నందగోపాల్ బాబు కూడా ప్రజల పట్ల అపారమైన మమకారం, ప్రేమాభిమానాలతో వైద్య సేవలు అందిస్తూ అనేక మందికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. సేవా భావంతో వైద్యం చేస్తూ సమాజానికి విశేష సేవలందిస్తున్న డాక్టర్ నందగోపాల్ బాబుకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించడం చిదినేపల్లి గ్రామానికే గర్వకారణమని పలువురు అభిమానులు, గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెటిపేట, జూన్ 01 : రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల నిర్వహకులు సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ ఆర్ ఎం రైస్ మిల్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తో, గాయత్రి రైస్ మిల్ ను మండల తహసిల్దార్ పుష్పలత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లుల కేటాయించిన ధాన్యం సి ఎం ఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్, దండేపల్లి, కొర్విచెల్మ లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

# సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్‌కాస్ట్‌లో ఘోర ప్రమాదం

## బొలెరో జీపుపై పల్టీ కొట్టిన భారీ డంపర్.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, జూన్ 1: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని సింగరేణి జేవీఆర్ ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిలో సోమవారం జరిగిన ప్రమాదం కలకలం రేపింది. ఉపరితల గనుల్లో బొగ్గు రవాణాకు వినియోగిస్తున్న భారీ డంపర్ అదుపుతప్పి బొలెరో జీపుపై పల్టీ కొట్టడంతో జీపు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో జీపులో ఉన్న డ్రైవర్ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ఘటనను గమనించిన సింగరేణి సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన డ్రైవర్‌ను అంబులెన్స్‌లో సింగరేణి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి వైద్యులు చికిత్స అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. డంపర్ భారీగా జీపుపై పడటంతో వాహనం నుజ్జునుజ్జు కావడం గని ప్రాంతంలో ఆందోళనకు గురిచేసింది. ప్రమాదం జరిగిన వెంటనే సింగరేణి అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం

**- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, జూన్ 1 : తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించడవే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కారు లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం పాలకుర్తి అంతర్గాం మండలంలోని బసంత్‌నగర్ పాలకుర్తి కొత్తపల్లి రామారావు పల్లి గోలివాడ గ్రామాలలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించి మాట్లాడారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమా ణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, జూన్ 01: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కు వినతిపత్రాన్ని అందించారు. జిల్లా కేంద్రంలో నడపబడుతున్న ప్రయివేటు పాఠశాలలో కనీస అర్హత లేని టీచర్లతో పాఠశాల యాజమాన్యం బోధన చేపిస్తున్నారని, కనీస ఆట స్థలం కూడా లేని పాఠశాలలు జిల్లాలో ఉన్నాయని అటువంటి ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని వారు అన్నారు. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు కోలిపాక వీరేందర్, వాసు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఖానాపూర్, జూన్ 1 : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపూర్ లో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం అయినాయనీ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం తెలిపారు. కళాశాల లో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఈటి, ఓఏ, ఏసిపి విభాగాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆయన తెలిపినారు. కళాశాలలో విశాల మైన తరగతి గదులతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, డిజిట ల్ బోర్డులు, ప్రత్యేక ప్రయోగశాలలు లైబ్రరీ సౌకర్యం ఉన్నట్లు తెలిపినారు. విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, స్కాలర్షిప్, అల్పాహారం, మధ్యాహ్న భోజన అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఒత్తిడి లేని నాణ్యమైన విద్య కోసం విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని ఆయన కోరారు.



# అసలైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, జూన్ 1 : తొలి మలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కోసం పోరాడిన వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని వారికి తగిన న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోడిటి శంకర్ గౌడ్, రామగుండం ఇంచార్జ్ నూతి తిరుపతి అన్నారు. సోమవారం అంతర్గాం మండల కేంద్రం నూకాంబిగా దేవాలయం ఆవరణలో జరిగిన ఉద్యమకారుల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అసలైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి తగిన న్యాయం చేయాలని శంకర్ గౌడ్ తిరుపతి డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో అంతర్గాం మండల తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షులుగా పైడిపల్లి రమేష్‌గౌడ్, ఉపా ధ్యక్షులుగా సమ్మెట తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా తిగుట్ల నవీన్, కోశాధికారిగా బొంతు ఆనందు, సహాయ కార్యదర్శిగా కొట్టే తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా శంకర్ గౌడ్ ప్రకటించారు.



# షాట్ సర్క్యూట్ తో తండ్రి,కొడుకు మృతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖానాపూర్, జూన్ 1: ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలంలో విద్యుత్ షాక్ తగిలి తండ్రి కొడుకులు ఇద్దరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పెంబి మండలంలోని కోరకంటి తండాకు చెందిన తండ్రి అర్జున్,కొడుకు శ్రీనివాస్ తో కలిసి ఇంట్లో ఉన్న ఇనుప కూలర్‌లో నీళ్లు పోస్తుం డగా, కూలర్ వైరు ఆన్ చేసి ఉండగా అకస్మాత్తుగా ఇద్దరికీ విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. విద్యుత్ షాక్ తగిలి పడి ఉన్న వారిద్దరిని రక్షించడానికి వెళ్లిన రాథోడ్ అర్జున్ భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఖానాపూర్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా ప్రమాద విషయం తెలుసుకున్న పెంబి ఎస్సై హనుమాన్లు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఒకే కుటుంబానికి ఇద్దరు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# భూపాలపల్లి ఏరియా నుంచి ఇద్దరు సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**- కంపెనీ స్థాయిలో కొమురవెల్లి రాజయ్య, ఏరియా స్థాయిలో లకావత్ శంకర్ కు గౌరవం.**

**- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నేడు సత్కారం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)





జయశంకర్-భూపాలపల్లి, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి సంస్థలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఏరియా, కంపెనీ స్థాయిల్లో సత్కరించే సంప్రదాయంలో భాగంగా భూపాలపల్లి ఏరియాకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ప్రతిష్ఠాత్మక ఉత్తమ ఉద్యోగి పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ వెల్లడించారు. కంపెనీ స్థాయి ఉత్తమ ఉద్యోగిగా కేటీకే ఓసీటూ ఉపరితల గనిలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న కొమురవెల్లి రాజయ్య ఎంపికయ్యారు. అలాగే భూపాలపల్లి ఏరియా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా కేటీకే-1 భూగర్భ గనిలో ఎస్‌డీఎల్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న లకావత్ శంకర్ ఎంపిక కావడం విశేషం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జూన్ 2న మంగళవారం భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో లకావత్ శంకర్‌ను ఏరియా జనరల్ మేనేజర్ ఘనంగా సత్కరించనున్నారు. అదే విధంగా కంపెనీ స్థాయి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన కొమురవెల్లి రాజయ్యకు కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో సింగరేణి సీఎండీ చేతుల మీదుగా ఘన సన్మానం జరగనుంది. సింగరేణి అభివృద్ధికి వారు అందించిన విశిష్ట సేవలు, విధి నిర్వహణలో చూపిన అంకితభావం, పనితీరుకు గుర్తింపుగానే ఈ పురస్కారాలు లభించాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన లకావత్ శంకర్, కొమురవెల్లి రాజయ్యలను ఆయా గనుల అధికారులు, ఏరియా అధికారులు, సహోద్యోగులు అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు.

# కామ్రేడ్ లింగయ్య సేవలు చిరస్మరణీయం

**5వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, మే 1: భూస్వాముల పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి, పేద ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన సీపీఐ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు గట్టికొప్పుల లింగయ్య సేవలు ఎప్పటికీ మరువలేనివని సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం అన్నారు. మోటకొండూరు మండలంలోని వర్టూరు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగయ్య 5వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లింగయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాదగాని మాణిక్యం మాట్లాడుతూ, లింగయ్య 18 ఏళ్ల వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి, గ్రామీణ స్థాయిలో రైతులను సంఘటితం చేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం, నైజాం పాలకులు మరియు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఆయన అహర్నిశలు పోరాడారని పేర్కొన్నారు. పేదల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన లింగయ్య, రైతు సభల ద్వారా ప్రజల్లో



చైతన్యం తీసుకువచ్చారని చెప్పారు. సీపీఐ మండల కార్యవర్గ సభ్యునిగా అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తుచేశారు. వర్టూరు గ్రామంలో వార్డు సభ్యునిగా, నీటి సంఘం, పాల సంఘం చైర్మన్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. లింగయ్య భౌతికంగా లేకపోయినా ఆయన చూపిన మార్గం, ప్రజాసేవా స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని, ఆయన ఆశయాల సాధనకు పార్టీని మరింత బలోపేతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి సుదగాని వెంకన్న, గ్రామ సర్పంచ్ గట్టికొప్పుల సరిత మచ్చేందర్, ఉప సర్పంచ్ మోర శ్రీనివాస్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి, పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలును తక్షణమే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, మే 1: వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన మొత్తం ధాన్యం, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు, ఇంకా పూర్తిచేయాల్సిన కొనుగోలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. స్థానిక రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైస్ మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించి, మిల్లు సామర్థ్యం, గోదాములో నిల్వ ఉన్న ధాన్యం, అందుబాటులో ఉన్న స్థలం, హమాలీల లభ్యత తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వరి ధాన్యం విస్తీర్ణం, దిగుబడి, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు వివరాలను సమీక్షించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు అండగా వుంటాం

**తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ అధ్యక్షులు బట్టి అజయ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, జూన్ 01 : ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని మెదక్ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షులు బట్టి అజయ్ అన్నారు. సోమవారం రోజు వెల్ కమ్ బోర్డు నుండి మెదక్ బస్ స్టాండ్ వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్ పట్టణంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద తెలంగాణ రక్షణ సేన మొట్టమొదటి జెండాను పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు నరేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కల్వకుంట్ల కవితసమ సమాజ స్థాపన కోసం టిఆర్ఎస్ పార్టీనిఆవిర్భావించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసింది సమస్యల పరిష్కారం చేసింది టిఆర్ ఎస్ పార్టీని అన్నారు. రానున్న రోజుల్లో మెదక్ నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా పార్టీ ముందుకు వెళుతుందన్నారు. సంపూర్ణ తెలంగాణ కావాలన్నది మా పార్టీ యొక్కలక్ష్యం



అన్నారు. పార్టీని మరింత బలోపేతంచేస్తామని ప్రజల సమస్యలకు పరిష్కారం కూడ ఎక్కడి అక్కడే పరిష్కారం చూపుతుమని అన్నారు. మా అధ్యక్షురాలు సూచనల మేరకు పల్లెపల్లెకు పార్టీని తీసుకెలుతుమనిన్నరు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జి నరేందర్ యాదవ్, టీఆరెఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు మెదక్ నియోజకవర్గం ఇంచార్జి బట్టి ఉదయ్, రమేష్ గౌడ్, గణేష్, నర్సపూర్ ఇంచార్జ్ జూనెద్ తో పాటు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# మొక్కలను నాటుదాం... ప్రకృతిని కాపాడుదాం...

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు, జూన్ 1 : జిల్లాలో మొక్కలు నాటుదాం ప్రకృతిని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన



అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత, ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు, జూన్ 1 : ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 100 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 25, పెన్షన్లకు 37, ఇతర శాఖలకు సంబంధించినవి 38 దరఖాస్తులు అందాయి. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు



# ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, జూన్ 01: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఎస్ డి సి జల కుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీకే-1 గని ఎస్సీ అసోసియేషన్

**ఫిట్ సెక్రటరీగా గౌతమ్ రాజ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్-భూపాలపల్లి, జూన్ 1: భూపాలపల్లి ఏరియా లోని కేటీకే-1 గని ఎస్సీ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీగా వాడపల్లి గౌతమ్ రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి తెలిపారు. సోమవారం కేటీకే-1 గనిలో నిర్వహిం చిన ఎస్సీ అసోసియేషన్ సమావేశంలో పలు అంశాలపై చర్చించిన అనంతరం నూతన ఫిట్ సెక్రటరీ ఎన్నిక నిర్వహించగా, వాడపల్లి గౌతమ్ రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.వి. రావు పరిశీలకుడిగా వ్యవహరిం చారు. కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్ ఆర్. చంద్రశేఖరరావు, బ్రాంచ్ కార్యదర్శి మండల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం రాయమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఫిట్ సెక్రటరీగా ఎన్నికైన గౌతమ్ రాజ్ మాట్లాడుతూ, కేటీకే-1 గనిలో పనిచేస్తున్న ఎస్సీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన బాధ్య తలు చేపట్టిన గౌతమ్ రాజ్‌కు అసోసియేషన్ నాయకులు, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అధికారులకు కలెక్టర్ దివాకర్ టీఎస్ ఆదేశం**

**- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఖమ్మం, జూన్ 1 : ప్రజల నుంచి అందుతున్న వినతులు, సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కార చర్యల కోసం సూచనలు చేశారు. కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటి రంగయ్య, ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 255, 262లో తనకు 6 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి వెళ్లేందుకు దారి కల్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత తహసీల్దార్‌కు నివేదిక పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన ఎం. వెన్నెల తనకు తల్లిదండ్రులు లేరని, పదో తరగతిలో 493 మార్కులు సాధించానని పేర్కొంటూ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ కోర్సులో సీటు ఇప్పించాలని కోరారు. ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ ఆర్‌సీఓకు కలెక్టర్ సూచించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె. వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ లేబర్ అధికారికి పంపిస్తూ అర్హతల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన పలు అర్జీలను స్వీకరించిన కలెక్టర్, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానం

**- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న నిర్వహించే వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేచేశారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జూన్ 2వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్య మాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# గోదావరి పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తాం

**- రూ.1,000 కోట్లతో విస్తృత ఏర్పాట్లు : మంత్రి గడ్డం వివేక్**

**- త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ**





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి/కాటారం, జూన్ 1: రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి నదుల త్రివేణి సంగమంలో సోమవారం పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ, పుష్కరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని దేవుడిని ప్రార్థించినట్లు చెప్పారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి వెల్లడించారు. ఇందుకోసం సుమారు రూ.1,000 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, నది ప్రవహించే అన్ని జిల్లాల్లో పుష్కర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారని తెలిపారు. అలాగే బాసర ఆలయ అభివృద్ధి కోసం రూ.170 కోట్లతో చేపట్టనున్న పనులకు కూడా శంకుస్థాపన జరిగినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, గోదావరి పుష్కరాల ప్రారంభానికి ముందే అన్ని పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. మొదటి విడత నిధులు ఇప్పటికే విడుదల చేసినట్లు వెల్లడించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, గోదావరి-ప్రాణహిత-అంతర్వాహిని సరస్వతి త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. సరస్వతి అమ్మవారి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలంతా ఐక్యతతో జీవించాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, ఆలయ అర్చకులు మంత్రి గడ్డం వివేక్, ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు అమ్మవారి జ్ఞాపికతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటిన మంత్రి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాటారం, జూన్ 1 : పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, డీఎఫ్‌వో నవీన్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. అనంతరం ప్రజలు తమ ఇండ్ల వద్ద నాటుకునేందుకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. చెట్ల సంఖ్య తగ్గిపోవడం వల్ల వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఓజోన్ పొర దెబ్బతినడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రజలందరూ సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అతిసార రహిత జిల్లానే లక్ష్యం

**- జూన్ 1 నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**

**- ఓఆర్ఎస్, జింక్ అందుబాటుపై ప్రత్యేక దృష్టి**




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, జూన్ 1 : అతిసార వ్యాధి కారణంగా చిన్నారుల మరణాలను పూర్తిగా నివారించడమే లక్ష్యంగా జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో స్టాప్ డయేరియా కార్యక్రమ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య అధికారి ఎస్.అనిత మాట్లాడుతూ సందర్భంగాజూన్ 1 నుంచి 15 వరకు మొదటి దశలో అతిసార నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 16 నుంచి జూలై 31 వరకు రెండో దశలో ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్, జింక్ డిపోలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి అవసరమైన చోట ఓఆర్ఎస్ నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అతిసారం బారిన పడినప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోతుందని, వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వడం ద్వారా ప్రాణాపాయం నివారించవచ్చని తెలిపారు. తల్లులు, గర్భిణులు, కుటుంబ సభ్యులకు అతిసార నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు,ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్, జింక్ మాత్రలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా రోటావైరస్ టీకా ప్రతి చిన్నారికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం,సురక్షితమైన తాగునీటిని వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, పోషకాహారం అందించడం,మరుగుదొడ్ల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. అలాగే రోటావైరస్,తట్టు టీకాలు,విటమిన్-ఏ సిరప్ తప్పనిసరిగా అందేలా చూడాలని పేర్కొన్నారు. సాధారణంగా గిరిజన ప్రాంతాలు,స్లమ్‌లు, వలస జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలు, అనాథాశ్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులు,ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అతిసార వ్యాధి నుండి మీ పిల్లలను రక్షించుకోండి అనే నినాదంతో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి,సుమన్, వసుమతి,రాజేష్,నీలిమ, దిశా కోఆర్డినేటర్, సావిత్రి తదితరలు పాల్గొన్నారు.



# బాధిత మహిళలకు అండగా 'యూనిటీ ఇన్ డైవర్సిటీ' సంస్థ

**- శక్తి సదన్‌లో అన్నప్రసాదాల పంపిణీ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, జూన్ 1 : సమాజంలో పురుష అహంకారం, కుటుంబ వేధింపులు, వివిధ రకాల అన్యాయాలకు గురైన మహిళలకు "యూనిటీ ఇన్ డైవర్సిటీ" స్వచ్ఛంద సంస్థ అండగా నిలుస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలోని శక్తి సదన్ ఆశ్రమంలో బాధిత మహిళలకు అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, కార్యదర్శి షేక్ జాఫర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలను సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. బాధిత మహిళలకు మానసికంగా, ఆర్థికంగా తోడ్పాటు అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు సామాజిక చైతన్యం అవసరమని, మహిళల భద్రత, సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ వి.డి.ఐ. జయరాజ్, సహాయ కార్యదర్శి రాకం శ్యామ్ బాబు, ట్రెజరర్ బోగా గిరి, సభ్యులు మంద వెంకటేశ్వర్లు, జైసన్, సాయి, సైదారావు, హబీబ్, జబ్బార్, డాక్టర్ నర్సింహారావు, బాబా, శక్తి సదన్ సభ్యులు ప్రభావతి, మానస తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు అండగా నిలిచి సహాయం అందించిన యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు బాధిత మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



**- రూ.5 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ**

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, జూన్ 1: మహిళల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని మహిళా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 42 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, ఇందిరా మహిళా శక్తి యూనిట్ల కోసం రూ.5 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మహిళా సంఘాల ప్రతినిధులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే కుటుంబాలు, సమాజం అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పట్టణ పరిధిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలకు వినియో గించేలా చర్యలు తీసుకోవాలని ఎంఆర్వో, ఆర్డీవో అధికారులకు సూచించారు. మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంకులు సహా వివిధ ఆదాయ వనరుల కల్పనకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి, మండల రెవెన్యూ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్, డీఎంసీ, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి

**- మూకమామిడిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**- పాల్గొన్న గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి, అటవీ అభివృద్ధి సంస్థ డీఎం మేనేజర్ మాధవి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, జూన్ 1: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీలో సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాల్వంచ డివిజన్ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ, పర్యావరణ, అటవీ, విజ్ఞాన సాంకేతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూకమామిడి శివాలయ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి, అటవీ అభివృద్ధి సంస్థ డీఎం మేనేజర్ మాధవి ముఖ్య అతిథులుగా హాజరై ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణతో పాటు మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడి పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి సేకరించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ సదస్సులో సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అటవీ అభివృద్ధి సంస్థ డీఎం మేనేజర్ మాధవి మాట్లాడుతూ, అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. అడవుల ప్రాముఖ్యత, వాటి ద్వారా లభించే ప్రయోజనాలు, మానవ--వన్యప్రాణుల సంఘర్షణ నివారణ వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 1 నుంచి 11 వరకు గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం అనంతరం అటవీ అభివృద్ధి సంస్థ అధికారులు సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ ఎస్. నాగరాజు, బి. సైదా నాయక్, వార్డు సభ్యురాలు సున్నం భద్రమ్మ, నాయకులు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, మెచ్చా వెంకప్ప, ఇబ్రహీం, పాయం ముత్తయ్య, రాయల సాంబశివరావు, రింగు బాలకృష్ణ, బచ్చల సురేష్, సిగ సత్యనారాయణ, గ్రామస్తులు, మహిళలు, అటవీ శాఖ సిబ్బంది, బీట్ అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

**- అయ్యగారిపేట అంబేద్కర్ నగర్‌లో సమస్యలపై ప్రత్యేక సమావేశం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



సత్తుపల్లి, జూన్ 1: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సత్తుపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత వేణు సూచించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారిపేట అంబేద్కర్ నగర్ 3వ వార్డులో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనులు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత వేణు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ, పారిశుధ్యం, రోడ్లు, వీధి దీపాల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. తాగునీటి పైప్‌లైన్‌లలో లీకేజీలు, కలుషిత నీటి సమస్యలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మురుగునీటి కాలువలను క్రమం తప్పకుండా శుభ్రపరచడం, బ్లాక్ అయిన డ్రైనేజీలను వెంటనే మరమ్మతు చేయడం ద్వారా వర్షాకాలంలో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే పాడైన రోడ్ల మరమ్మతులు చేపట్టడం, అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయడం గురించి చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సామాజిక భద్రతా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులకు సూచించారు. సమావేశంలో కాలనీవాసులు తమ సమస్యలు, వినతులను వైస్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా, వాటిని స్థానిక శాసనసభ్యురాలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బొంతు సుమలత వేణు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాలనీవాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామవరం డిస్పెన్సరీని యథావిధిగా కొనసాగించాలి

**- వైద్యులు, సిబ్బందిని నియమించి సేవలు పునరుద్ధరించాలి**

**- సీఎంఓకు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 1 : కొత్తగూడెం ఏరియాలోని రామవరం సింగరేణి డిస్పెన్సరీని మూసివేయాలనే నిర్ణయాన్ని యాజమాన్యం తక్షణమే ఉపసంహరించుకుని, ఆస్పత్రిని యథావిధిగా కొనసాగించాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సింగరేణి ప్రధాన వైద్యశాల ముఖ్య వైద్యాధికారి (సీఎంఓ) కిరణ్ రాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ, రామవరం ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది సింగరేణి కార్మికులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులకు ఈ డిస్పెన్సరీ ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ఉద్యోగి పదవీ విరమణ పొందిన తర్వాత కొత్త సిబ్బందిని నియమించకుండా డిస్పెన్సరీకి సీల్ వేయడం సమంజసం కాదన్నారు. డిస్పెన్సరీ మూసివేతతో స్థానిక కార్మిక కుటుంబాలు చిన్నపాటి వైద్య సేవల కోసం కూడా సుదూర ప్రాంతంలోని ప్రధాన వైద్యశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రామవరం డిస్పెన్సరీలో తక్షణమే వైద్యులు, అవసరమైన సిబ్బందిని నియమించి మందుల పంపిణీతో పాటు అన్ని వైద్య సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ చొరవ తీసుకుని డిస్పెన్సరీ భవన పునర్నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు. వినతిపత్రానికి స్పందించిన సీఎంఓ కిరణ్ రాజ్, డిస్పెన్సరీ భవనాన్ని పునర్నిర్మించి త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, వైద్యుడు, సిబ్బందిని నియమించి రామవరం డిస్పెన్సరీ సేవలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, పిట్ కార్యదర్శులు అనంతలక్ష్మి, మధుకృష్ణ, కమల్, ఆఫీస్ బేరర్లు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం, దోబీ ఘాట్ నిర్మాణ పనుల పరిశీలన



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, జూన్ 1: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న నూతన అంబేద్కర్ భవనం, వేంసూరు రోడ్డులోని దోబీ ఘాట్ భవన నిర్మాణ పనులను సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ప్రజలకు అందుబాటులోకి రానున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా బేగం కమలపాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**తల్లాడ మండలం బిల్లుపాడు సమీపంలో విషాద ఘటన**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



సత్తుపల్లి, జూన్ 1 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెం దాడు. స్థానికుల కథనం ప్రకారం, సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో బిల్లుపాడు గ్రామ పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మృతుడి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. ప్రమాదం కారణంగా కొంతసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదాలు నివారించేందుకు ప్రమాదకర ప్రాంతాల్లో వేగ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 1 : ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఐడీఓసీ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యత అని, వాతావరణ మార్పులు, కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా చేపట్టే కార్యక్రమాల్లో గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు భాగస్వామ్యం కావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే పర్యావరణ కార్యక్రమాలను వివరించారు. వనమహోత్సవం కింద జిల్లాలో 55 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉండగా, గత రెండేళ్లుగా ఒక్క ఎకరం పోడు భూమి కూడా నరికివేయకుండా సంరక్షించగలిగామని చెప్పారు. పామాయిల్, జామాయిల్, వెదురు సాగు విస్తరణతో జిల్లా పచ్చదనంలో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించి, అటవీ శాఖ సిబ్బందికి సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. సమావేశంలో అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, జూన్ 1 : సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో నిర్వహించిన జంగాల నాగేశ్వరరావు తల్లి, స్వర్గీయ జంగాల సీతారత్నం దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ జంగాల సీతారత్నం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ సీతారత్నం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే తెలంగాణ ప్రగతి

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మణుగూరు, జూన్ 1:మహిళల అభ్యున్నతే తెలంగాణ ప్రగతికి పునాదని, మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మహిళలకు నిర్వహించిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు వెన్నెముకలని, వారి ఆర్థిక, సామాజిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, రుణ సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని సూచించారు. మహిళలకు పంపిణీ చేసిన చీరలు వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవం, బాధ్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని, మహిళా సాధికారత కోసం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మ సిబ్బంది, మండల, టౌన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం జూన్ 1 : పాలకుర్తి మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులుగా బదిలీపై వచ్చిన ఏఈఓలు సోమవారం బాధ్యతలు స్వీకరించారని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు ఇక్కడ ఏఈఓగా పనిచేసిన బి శశిధర్ ముత్తారం మండలం మైదాబండ క్లస్టర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో మానేల సువర్ణరేఖ బాధ్యతలు స్వీకరించారని పాలకుర్తి ఎలకలపల్లి క్లస్టర్‌లో పనిచేస్తారని సెల్ నెంబర్ 75 69945212 అదేవిధంగా కాంట్రాక్టు పద్ధతిలో కొంతకాలం పనిచేసిన ఎం యోజన స్థానంలో రెగ్యులర్ ఏఈఓ గా కుమ్మం శ్రీకాంత్ నియమితులయ్యారని పుట్నూరు జయ్యా రం పరిధిలో విధులు నిర్వహిస్తారని 8977752838 మండల అధికారి ప్రమోద్ కుమార్ తెలిపారు రైతులు బాధ్యతలు చేపట్టిన ఏఓఈ లను సంప్రదించాలని ఆయన కోరారు.

# హెల్త్ కార్డుల మార్గదర్శకాలు విడుదల కాకముందే జీతాల్లో కోతలు సరికాదు

**- ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి.. లేకుంటే ఉద్యమం తప్పదు**

**- టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేకులపల్లి, జూన్ 1 : ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆరోగ్య పథకానికి సంబంధించిన హెల్త్ కార్డుల మార్గదర్శకాలు, విధివిధానాలు పూర్తిగా ప్రకటించకుండానే మే నెల జీతాల్లో కోతలు విధించడం అన్యాయమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ ఆస్పత్రులు పథక పరిధిలోకి వస్తాయో, ఏ వ్యాధులకు చికిత్స అందిస్తారో, ఉద్యోగుల నమోదు ప్రక్రియ ఎలా ఉంటుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదన్నారు. ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో ఉద్యోగుల వివరాల నమోదు ప్రక్రియ కూడా పూర్తికాకపోయినా ముందస్తుగా జీతాల్లో కోతలు విధించడం సరికాదని పేర్కొన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే నమోదు విధానం సహా పలు అంశాలపై ఇంకా స్పష్టత లేదని, వెబ్‌సైట్‌లో చివరి వరకు మార్పులు కొనసాగుతున్న సమయంలో కోతలు విధించడం ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించడమేనన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి పూర్తి స్థాయి మార్గదర్శకాలు రూపొందించిన తర్వాతే పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకంలో చేరేందుకు ఆసక్తి ఉన్నవారికి మాత్రమే కోతలు విధించాలని, అందరికీ బలవంతంగా వర్తింపజేయడం తగదన్నారు. ఇప్పటికే మే నెల జీతంలో కోత విధించిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, లేకుంటే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని గుగులోత్ హరిలాల్ నాయక్ హెచ్చరించారు.

# మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

**- నిబద్ధత, పనితీరుకు గుర్తింపుగా ముగ్గురు ఉద్యోగులకు అవార్డులు"**

**- తెలంగాణ రాష్ట్ర అవార్డుల దినోత్సవం సందర్భంగా సత్కారం**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం జూన్ 1 : (ప్రజాలక్ష్యం ప్రతినిధి)లి మణుగూరు, జూన్ 1: సింగరేణి మణుగూరు ఏరియాలో విధి నిర్వహణలో నిబద్ధత, వృత్తి నైపుణ్యం, పనితీరు ఆధారంగా 2026 సంవత్సరానికి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు ఏరియా యాజమాన్యం ప్రకటించింది. మణుగూరు ఏరియా పరిధిలో వివిధ విభాగాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేసిన ఉద్యోగులను ఈ అవార్డులకు ఎంపిక చేశారు. ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా మణుగూరు ఏరియా ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఉత్తమ ఉద్యోగిగా కేసీహెచ్పి కన్వేయర్ ఆపరేటర్ గౌరారం నరసింహులు, స్పెషల్ అవార్డు (ఉత్తమ ఉద్యోగి)కు మణుగూరు ఏరియాలోని పీకే ఓసిటూకు చెందిన డివైఎస్ఈ (ఈఅండ్ఎం) ఎం.వెంకటరమణ ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవార్డుల దినోత్సవం-2026 సందర్భంగా మంగళవారం (జూన్ 2) నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఆర్. శ్రీనివాసరావుకు సింగరేణి కార్పొరేట్ కార్యాలయంలో జరిగే వేడుకల్లో అవార్డు ప్రదానం చేయనున్నారు. అలాగే ద్వితీయ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైనగౌరారం నరసింహులు, స్పెషల్ అవార్డు గ్రహీత ఎం. వెంకటరమణలను మణుగూరు ఏరియా ప్రధాన కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ చేతుల మీదుగా సన్మానించనున్నారు. ఈ సందర్భంగా అవార్డులకు ఎంపికైన ఉద్యోగులను మణుగూరు ఏరియా అధికారులు, సహోద్యోగులు అభినందించారు.





# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రం అందజేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 1 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వివిధ పత్రికలు, టెలివిజన్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి పూల బొకేలు, శాలువాలతో సత్కరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు జె. వెంకటరత్నం మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. జర్నలిస్టులందరికీ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారి కుటుంబాలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో రాయితీతో కూడిన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యాన్ని పునరుద్ధరించడంతో పాటు, జర్నలిస్టుల వాహనాలకు ప్రత్యేక పోలీస్ స్టిక్కర్లు జారీ చేయాలని, ప్రతి జర్నలిస్టుకు బీమా సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు జె. వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి జునుమాల రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నాగచంద్ర, జిల్లా నాయకులు జె. వీరభద్రం, జైనుల్లా, ఆదాబ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది: ఎమ్మెల్యే కోరం కనకయ్య

## టేకులపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేకులపల్లి, జూన్ 1 : రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ పేదల సంక్షేమం, గృహ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. టేకులపల్లి, గోల్యాతండా, 9వ మైలు తండా, బేతంపూడి, రోళ్లపాడు గ్రామపంచాయతీల పరిధిలో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గృహ లబ్ధిదారులకు స్వీట్లు తినిపించి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, హౌసింగ్ ఏఈ గణేష్, ఏఓసీ, యూనియన్ అధ్యక్షుడు ముచ్చా సుధాకర్, సర్పంచులు బానోత్ పూర్ణ, సుభాష్ చంద్రబోస్, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## ప్రజావాణిలో వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అంకిత్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, జూన్ 1 : ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేగవంతమైన చర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) పద్మావతితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామాజిక, భూ సంబంధిత మరియు ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని పరిష్కార దిశగా కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలలు తెరవక ముందే పాఠ్యపుస్తకాల పంపిణీ

**- పాల్వంచ మండలంలోని 75 ప్రభుత్వ పాఠశాలలకు అందజేత**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, జూన్ 1: నూతన విద్యా సంవత్సరం 2026-27 ప్రారంభానికి ముందుగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిన విద్యాశాఖ, సోమవారం పాల్వంచ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాల్వంచలోని బుక్స్ గోడౌన్ నుంచి మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే జిల్లా గోడౌన్ నుంచి పుస్తకాలను పాల్వంచకు తరలించి అందజేయడం విశేషం. మండలంలోని 75 మండల పరిషత్, జిల్లా పరిషత్, ఎయిడెడ్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ యూడైస్ (ఖణ×ూజు) గణాంకాల ఆధారంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను ముందుగానే సిద్ధం చేసి పంపించిందని తెలిపారు.



# అగ్నిప్రమాదంలో వరిగడ్డి వాము, పశువుల షెడ్డు దగ్ధం

## రూ.1.50 లక్షల ఆస్తి నష్టం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మణుగూరు, జూన్ 1 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని మణికంఠనగర్ గ్రామంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో రైతుకు చెందిన వరిగడ్డి వాము, పశువుల షెడ్డు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతు మల్లీడి భాస్కర్‌కు చెందిన వరిగడ్డి వాములో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న పశువుల షెడ్డుకు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో సుమారు 550 వరిగడ్డి కట్టలు పూర్తిగా కాలిపోగా, రేకులతో నిర్మించిన పశువుల షెడ్డు కూడా పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సుమారు రూ.1.50 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమిక అంచనా. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే భారీ నష్టం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతుకు తగిన సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, జూన్ 01 : ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి.లక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని పీడీ హౌసింగ్‌కు కలెక్టర్ సూచించారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన పద్మ అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని చేసిన విజ్ఞప్తిపై విచారణ జరిపి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి తహసీల్దార్‌ను ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లెకు చెందిన గంధం రాములు తన ప్రహరీ గోడను అక్రమంగా కూల్చివేశారని ఫిర్యాదు చేయగా, విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు కలెక్టర్ సూచించారు.

# రక్తాక్షరాల ప్రస్థానం... స్వరాష్ట్ర సాకారం!

## అమరుల త్యాగాల పునాదిపై... ఆత్మగౌరవ తెలంగాణ ఆవిర్భావం

## జూన్ 2... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినం



రామకిష్టయ్య సంగన భట్ల
9440595494

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీ ప్రజా ఆకాంక్షల సాకారానికి, దశాబ్దాల సుదీర్ఘ పోరాటాల విజయానికి సమున్నత ప్రతీక. 2014 జూన్ 2న భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ భౌగోళికంగా, రాజకీయంగా అవతరించినప్పటికీ, ఈ చారిత్రక పరిణామం వెనుక తరాల నాటి వేదన, అమరుల రుధిర ధారలు, మేధావుల మేధోమథనం దాగి ఉన్నాయి. భారత స్వాతంత్ర్యా నంతర చరిత్రలో ఒక ప్రాంతీయ స్వయంప్రతిపత్తి ఆకాంక్ష ఇంతటి సుదీర్ఘ కాలం పాటు ప్రజాస్వామ్య పద్ధతిలో సజీ వంగా కొనసాగడం, చివరకు లక్ష్యాన్ని ముద్దాడటం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే అరుదైన ఘట్టం. ఈ సమగ్ర ప్రస్థానంలో 1969 నాటి తెలంగాణ ఉద్యమం ఒక అగ్నిపర్వతంలా బద్దలై, ప్రత్యేక రాష్ట్ర కాంక్షను ప్రజా బాహుళ్యంలో శాశ్వతంగా నాటిన అత్యంత కీలకమైన మైలురాయి. ఆ వీరోచిత పోరాటానికి యాభై ఏళ్లకు పైగా కాలం గడచినా, నాటి జ్ఞాపకాలు మరియు త్యాగాలు నేటికీ తెలంగాణ సామాజిక, రాజకీయ చైతన్యంలో ప్రవాహ రూపంలో సజీవంగా ప్రవహిస్తూనే ఉన్నాయి.

ఈ సుదీర్ఘ చారిత్రక ప్రస్థానాన్ని లోతుగా విశ్లేషించాలంటే 1956 నాటి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు లోపాలను, అంతకుముందున్న హైదరాబాద్ రాష్ట్ర పరిస్థితులను నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది.నిజాం పాలన నుంచి విముక్తి పొంది,1948 సెప్టెం బర్ 17న భారతదేశంలో విలీనమైన హైదరాబాద్ రాష్ట్రం, ఒక ప్రత్యేక పరిపాలనా విభాగంగా స్వయంసమృద్ధి కలిగి ఉండేది. అయితే, 1956 నవంబర్ 1న కేవలం భాష ఒక్కటే ప్రాతిపదికగా, అప్పటి భాషా ప్రాతిపదిక రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ (ఫజల్ అలీ కమిషన్) వ్యతిరేకించినప్పటికీ, రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్ర రాష్ట్రంతో విలీనం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. విలీనం వల్ల సంభ వించబోయే నష్టాలను ముందే పసిగట్టిన తెలంగాణ మేధావులు, నాయకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో, వారిని శాంతింపజేయడానికి అప్పట్లో 'పెద్దమను షుల ఒప్పందం' కుదిరింది. తెలంగాణ ప్రాంత ఆదాయాన్ని ఇక్కడి అభివృద్ధికే ఖర్చు చేయడం,ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికులకు ముల్కీ నిబంధనల ప్రకారం ప్రాధాన్యం కల్పిం చడం, ఉమ్మడి రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పదవిని తెలంగాణకు కేటాయించడం, ప్రాంతీ య మండలి ఏర్పాటు వంటి కీలక హామీలు ఆ ఒప్పందంలో లిఖితపూర్వకంగా పొందు పరిచారు. కానీ, విలీనం జరిగిన కొద్ది సంవత్సరాలకే పెద్దమనుషుల ఒప్పందంలోని ప్రతి సూత్రం ఉల్లంఘనకు గురైంది. తెలంగాణకు చెందాల్సిన మిగులు నిధులు ఆంధ్రా ప్రాంత సాగునీటి ప్రాజెక్టులకు, ఇతర వనరుల అభివృద్ధికి తరలిపోయాయి. పరిపాలనా రంగంలో తెలంగాణకు దక్కాల్సిన ఉపముఖ్యమంత్రి పదవిని అప్పటి పాలకులు 'రెండు వందల వోల్టుల బల్బుకు ఐదు వందల వోల్టుల కరెంట్ ఇస్తే ఏమవుతుందో ఉపముఖ్యమంత్రి పదవి కూడా అంతే' అంటూ అవహేళన చేశారు. విద్యా, ఉపాధి రంగాల్లో తీవ్రమైన వివక్ష వ్యక్తమైంది. ముఖ్యంగా హైదరాబాద్ రాష్ట్ర కాలం నాటి నుంచి అమల్లో ఉన్న ముల్కీ నిబంధనలను (15 సంవత్సరాలు స్థానికంగా నివసించిన వారే అర్హులు అనే నియమం) దొంగ నివాస ధృవీకరణ పత్రాల ద్వారా యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ వేలాది మంది స్థానికేతరులను తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించారు. సాగునీటి రంగాన్ని పరిశీలిస్తే, కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతం అత్యధికంగా తెలంగాణలోనే ఉన్నప్పటికీ, ప్రాజెక్టుల కేటాయింపులు, నిధుల మళ్లింపుల వల్ల ఇక్కడి సాగుభూములు బీడుగా మారగా, దిగువన ఉన్న కోస్తా ప్రాంతాలు సస్యశ్యామలమయ్యాయి. పరిశ్రమల స్థాపనలో, విద్యాసంస్థల కేటాయింపుల్లో నిరంతరం జరిగిన ఈ అన్యాయం తెలంగాణ యువతలో, ముఖ్యంగా మేధావుల్లో తీవ్ర అసంతృప్తికి, ఆత్మగౌరవ వేదనకు కారణమైంది.

ఈ వ్యవస్థీకృత వివక్షే 1968 చివరి నాటికి తీవ్ర ప్రజా అసంతుష్టిగా మారి, 1969 ప్రారంభంలో ఒక బృహత్ ఉద్యమంగా ఉప్పెనలా ఎగసింది. 1969 జనవరిలో ఖమ్మం పట్టణంలో ఇల్లేందు పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్‌లో స్థానికేతరుల నియామకాలకు వ్యతిరేకంగా కృష్ణ అనే విద్యార్థి చేపట్టిన నిరాహార దీక్షతో ఈ పోరాట స్ఫూర్తి రగిలింది. ఈ అగ్నికణం క్రమంగా దావానలంలా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వ్యాపించి, అక్కడ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ప్రధాన మేధో, కార్యాచరణ కేంద్రంగా ఆవిర్భవించింది. నిన్నటివరకు హక్కుల రక్షణ కోసం, రక్షణల అమలు కోసం సాగిన నిరసనలు, మరుసటి క్షణంలో 'ప్రత్యేక తెలంగాణ' అనే ఏకైక నినాదంతో రూపాంతరం చెందాయి. విద్యార్థుల చేతుల్లోకి వెళ్లిన ఉద్యమం అచిరకాలంలోనే కుల, మత, వర్గ విభేదాలను అధిగమించి ఉపాధ్యాయులు, కార్మికులు, న్యాయవాదులు, ఎన్జీఓలు, సామాన్య రైతాంగం, మహిళలు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ఒక అద్భుతమైన ప్రజా ఉద్యమంగా నిలిచింది. తెలంగాణ పల్లెలు, పట్టణాలు ప్రత్యేక రాష్ట్ర నినాదాలతో ప్రతిధ్వనించాయి.

ఆందోళనలను ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరించాల్సిన అప్పటి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం, పాశవిక అణచివేత ధోరణిని అవలంబించింది. శాంతియుత ప్రదర్శనలపై




నిర్బంధాలు, లాఠీఛార్జీలు, ముందస్తు అరెస్టులతో పాటు సైనిక, పోలీసు బలగాలతో వీధుల్లో కాల్పులు జరిపించింది. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వీధులు రణరంగాలుగా మారాయి. ఆనాటి పోలీసు కాల్పుల్లో వందలాది మంది యువకులు, పాఠశాల విద్యార్థులు, ఉద్యమకారులు ప్రాణాలు కోల్పోయారు. చారిత్రక, అధికారిక గణాంకాల ప్రకారం 1969 ఉద్యమంలో సుమారు 369 మంది అమాయక విద్యార్థులు, యువకులు తుపాకీ గుళ్లకు బలై అమరులయ్యారు. హైదరాబాద్‌లోని గన్‌ఫౌండ్రీ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం నేటికీ ఆనాటి త్యాగాల రక్తాక్షరాలకు సజీవ సాక్ష్యంగా నిలబడి ఉంది. ఈ వీరుల ప్రాణత్యాగాలే తరువాతి తరం ఉద్యమకారుల గుండెల్లో నిరంతర ఆయుధాలుగా, స్ఫూర్తి కేంద్రాలుగా మారాయి.

ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న తరుణంలో, దీనికి ఒక సుస్థిరమైన రాజకీయ దిశను నిర్దేశించేందుకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, నిబద్ధత గల రాజకీయ నాయకుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో 'తెలంగాణ ప్రజా సమితి' (టీపీఎస్) ఏర్పాటైంది. ఈ సంస్థ కేవలం నిరసనలకే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రజల ఆకాంక్షను అంతర్జాతీయ, జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో సఫలీకృతమైంది. దీనికి నిదర్శనంగా 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి ప్రత్యేక రాష్ట్ర సాధన ఏకైక అజెండాతో బరిలోకి దిగి, తెలంగాణ ప్రాంతంలోని మొత్తం 14 పార్లమెంట్ స్థానాలకు గాను 10 స్థానాలను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించింది. ఈ అఖండ విజయం ద్వారా ప్రత్యేక రాష్ట్రం అనేది కొద్దిమంది విద్యార్థుల ఆందోళన కాదని, అది కోట్లాది మంది తెలంగాణ ప్రజల అంతిమ తీర్పు అని దేశ రాజధాని ఢిల్లీకి స్పష్టమైన సందేశం పంపింది.

కానీ, దురదృష్టవశాత్తూ రాజకీయ చదరంగంలో తెలంగాణ ఆకాంక్షలు మళ్లీ దగా పడ్డాయి. నాటి కేంద్ర ప్రభుత్వం అనుసరించిన సంకుచిత రాజకీయ వ్యూహాలు, నాయకత్వ స్థాయిల్లో తలెత్తిన అంతర్గత విభేదాలు, వ్యూహాత్మక లోపాల కారణంగా తెలంగాణ ప్రజా సమితిని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. తద్వారా 1969 ఉద్యమం తన తక్షణ లక్ష్యమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించలేక తాత్కాలికంగా వెనకడుగు వేసింది. ఉద్యమం ఆగిపోయినట్లు కనిపించినా, ప్రజల అంతరాంతరాల్లో రగులుతున్న ప్రత్యేక రాష్ట్ర కాంక్ష మాత్రం చల్లారలేదు. తదనంతర కాలంలో ఈ ప్రాంతీయ అసంతృప్తిని చల్లార్చడానికి కేంద్రం ఎనిమిది సూత్రాల పథకం, ఐదు సూత్రాల పథకం, ఆ తర్వాత 1973లో ఆరు సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ఆధారంగానే 371-డి అధికరణను చేర్చి జోనల్ వ్యవస్థను తీసుకువచ్చినప్పటికీ, ఉమ్మడి పాలకుల వంచనా శిల్పంతో ఆ నిబంధనలు కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. నిధులు, నియామకాలు, నీళ్లలో దోపిడీ నిరంతరాయంగా సాగుతూనే వచ్చింది.

1990 ల ముగింపు నాటికి, ప్రపంచీకరణ విసిరిన సవాళ్లు, పెరిగిన ప్రాంతీయ అసమానతలు, తెలంగాణ పల్లెల్లో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభం, చేనేత కార్మికులు, రైతుల ఆత్మహత్యలు తెలంగాణ సమాజంలో మరో విడత చైతన్యానికి దారితీశాయి. సాహిత్య రంగం, సాంస్కృతిక సంఘాలు, మేధావుల సభల ద్వారా అంతర్లీనంగా సాగుతున్న ఆవేదనను రాజకీయ శక్తీకరణ వైపు మళ్లించాల్సిన చారిత్రక అవసరాన్ని గుర్తించి, 2001 ఏప్రిల్ 27న కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్)ను స్థాపించారు. 1969 నాటి అణచివేత, రాజకీయ విలీన అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్న మలిదశ ఉద్యమం, అంత్యంత వ్యూహాత్మకంగా, అహింసా మార్గంలో పార్లమెంటరీ ప్రక్రియలను, ప్రజా ఉద్యమాలను సమాంతరంగా నడిపించింది.

మలిదశ ఉద్యమంలో 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన 'తెలంగాణ తెచ్చుడో-కేసీఆర్ సచ్చుడో' ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమ చరిత్రను తిరగరాసింది. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడంతో తెలంగాణ సమాజం మరోసారి అగ్నిగుండంగా మారింది. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఈ ప్రజా విస్ఫోటనానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చారిత్రక ప్రకటన చేసింది. ఆ తర్వాత సీమాంధ్ర పాలకుల ఒత్తిళ్లతో కేంద్రం వెనకడుగు వేసినప్పటికీ, తెలంగాణ సమాజం ఐక్యంగా నిలిచి 'సకల జనుల సమ్మె', 'మిలియన్ మార్చ్', 'సాగర హారం', 'సంసద్ యాత్ర' వంటి అపూర్వ ప్రజాస్వామ్య ఉద్యమ రూపాలతో దేశ రాజధానిని కదిలించింది. అన్ని రాజకీయ పక్షాలు, ఉద్యోగ సంఘాలు, కవులు, కళాకారులు, సామాన్య ప్రజలు ఏకతాటిపైకి వచ్చి నిలవడంతో, చివరకు 2013 జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అత్యంత ఉత్కంఠభరిత పరిణామాల మధ్య 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్ ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొంది, చట్టబద్ధ రూపం దాల్చింది.

ఈ విధంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం కేవలం ఒక కొత్త పరిపాలనా విభాగం మాత్రమే కాదు, అది ఒక జాతి ఆత్మగౌరవ పునరుజ్జీవనం. ప్రారంభంలో 10 జిల్లాలతో ప్రయాణం మొదలుపెట్టిన కొత్త రాష్ట్రం, పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు చేరువ కావడం కోసం ప్రస్తుతం 33 జిల్లాలతో సమగ్ర వికేంద్రీకరణను సాధించుకుంది. గడిచిన పన్నెండేళ్ల కాలంలో తెలంగాణ సాగునీటి రంగంలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి బృహత్ ప్రాజెక్టులతో, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులతో, ఐటీ మరియు పారిశ్రామిక రంగాలలో అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ ప్రగతి పథంలో దూసుకుపోతోంది. అయినప్పటికీ, ఈ వైభవం వెనుక ఉన్న పునాదులను విశ్లేషించినప్పుడు 1969 నాటి తొలిదశ పోరాటమే సమున్నతంగా కనిపిస్తుంది. ఆనాడు 369 మంది అమరవీరులు చిందించిన రక్తం, కార్చిన కన్నీరు వ్యర్థం కాలేదని, వారి ఆకాంక్షలే మలిదశ ఉద్యమానికి ఇంధనంగా మారి నేటి సస్యశ్యామల తెలంగాణ సాకారానికి దారితీశాయని స్పష్టమవుతోంది. జూన్ 2 తెలంగాణ ప్రజల పండుగ దినం మాత్రమే కాదు, ఆరు దశాబ్దాల దోపిడీపై సామాన్యుడు సాధించిన చారిత్రక విజయకేతనం.

వ్యాసకర్త : సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.

## అఖిల భారత ఐఎన్‌టీయూసీ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణకు కీలక బాధ్యతలు

**- సింగరేణి కార్మిక నాయకులకు కేంద్ర కమిటీలో కీలక పదవులు**

**- కట్కూరి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా, ఐరేణి ఉదయ్ కుమార్ సహాయ కార్యదర్శిగా నియామకం**

**- నూతన జాతీయ అధ్యక్షుడు ధీరజ్ ప్రసాద్ సాహూను అభినందించిన తెలంగాణ ప్రతినిధులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1 : అఖిల భారత జాతీయ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశం జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఇటీవల ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వర్కింగ్ కమిటీ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్మికుల సమస్యలు, కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాలు, సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఇటీవల ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ ఎంపీ డాక్టర్ ధీరజ్ ప్రసాద్ సాహూ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా నిర్వహించిన వర్కింగ్ కమిటీ సమావేశం కావడం విశేషం. దివంగత మాజీ ఎంపీ చంద్రశేఖర్ దూబే స్థానంలో ధీరజ్ ప్రసాద్ సాహూ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్.జి. అరుణ్ కొనసాగుతున్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సింగరేణి కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఈపీ ఆపరేటర్స్ అండ్ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ రెడ్డిని అఖిల భారత కోల్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్‌లో ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అదే విధంగా ఐరేణి ఉదయ్ కుమార్ను సహాయ కార్యదర్శిగా నియమిస్తూ అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలను ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ధీరజ్ ప్రసాద్ సాహూ, ప్రధాన కార్యదర్శి ఎన్.జి. అరుణ్ సమక్షంలో ప్రకటించడం జరిగింది. సింగరేణి ప్రాంత కార్మికుల సమస్యలను జాతీయ స్థాయిలో సమర్థవంతంగా ప్రస్తావిస్తూ కార్మిక హక్కుల పరిరక్షణకు కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జాతీయ అధ్యక్షుడు ధీరజ్ ప్రసాద్ సాహూను తెలంగాణ ప్రతినిధులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమం, కార్మిక హక్కుల పరిరక్షణ, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం, కార్మిక సంఘాల బలోపేతం వంటి అంశాల్లో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌ల ప్రభావం, వాటివల్ల కార్మికులకు కలుగుతున్న నష్టాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమంపై పడుతున్న ప్రభావం, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలు, సంస్థాగత వ్యవహారాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికుల హక్కుల రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర కమిటీలో సింగరేణి ప్రాంత నాయకులకు కీలక బాధ్యతలు దక్కడంపై తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నాయకులు, సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకాలతో సింగరేణి కార్మికుల సమస్యలు జాతీయ స్థాయిలో మరింత బలంగా విని పించే అవకాశం కలుగుతుందని అభిప్రాయ పడ్డారు. అఖిల భారత కోల్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం పెరగడం కార్మిక ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తుందని, భవిష్యత్తులో కార్మికుల సంక్షేమం కోసం మరింత సమన్వయంతో పనిచేస్తామని నూతనంగా నియమితులైన నాయకులు తెలిపారు. "అఖిల భారత ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ధీరజ్ ప్రసాద్ సాహూ నాయకత్వంలో ఇంత పెద్ద స్థాయిలో జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం అభినందనీయమని, తెలంగాణ సింగరేణి కార్మికుల తరఫున వారికి ప్రణామాలు తెలియజేస్తున్నామని" సింగరేణి ఈపీ ఆపరేటర్స్ అండ్ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



**"సభలో మాట్లాడిన కట్కూరి శ్రీనివాస్ రెడ్డి"**

రాంచీలో జరిగిన సమావేశంలో కట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్న ఐఎన్‌టీయూసీ స్ఫూర్తితో తెలంగాణలో కూడా భారీ స్థాయిలో సమావేశాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామని, ఆ కార్యక్రమానికి డాక్టర్ ధీరజ్ ప్రసాద్ సాహూ ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతున్నామని" తెలిపారు. "భారతదేశంలో అత్యంత కీలకమైన బొగ్గు ఉత్పత్తి సంస్థల్లో సింగరేణి ఒకటని, దేశ విద్యుత్ రంగానికి అవసరమైన బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి విశేష పాత్ర పోషిస్తోందని" అన్నారు. పరిపాలనా పరంగా సింగరేణి తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నప్పటికీ, ఉద్యోగుల వేతన బోర్డు, వేతన ఒప్పందాలు, కార్మిక సంక్షేమ విధానాలు దేశంలోని ఇతర బొగ్గు గనుల కార్మికులతో సమానంగా అమలవుతాయని వివరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ జాతీయ నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, సమావేశంలో మాట్లాడే అవకాశం కల్పించిన జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.







## జూన్ 12 వరకు అటవీ పర్యావరణ అవగాహన కార్యక్రమాలు

### పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, జూన్ 01 : కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తుల అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా అటవీ పర్యావరణ అవగాహన కార్యక్రమంను సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన థీమ్ ల వారిగా కార్యక్రమాలు విజయవంతం చేయడం జరిగిందని, అటవీ పర్యావరణ అవగాహన కార్యక్రమాలు జూన్ 1 నుండి జూన్ 12 వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం తీసుకుని ముందుకు సాగుతుందని తెలిపారు. జూన్ 1న పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం, రెండున అటవీ శాఖ స్టాల్ ఏర్పాటు చేయడం, మూడున ప్లాస్టిక్ తొలగింపు కార్యక్రమాలు, వన్యప్రాణాలు, అగ్ని ప్రమాదాలకు నివారణ పై అవగాహన కార్యక్రమాలు, నాలుగున పాఠశాలల పోటీలు ఉచ్చును పట్టుకుని నిర్మూలనా కార్యక్రమం, ఐదవ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ మరియు అధిక సాంద్రత మొక్కల పెంపకం, ఆరున పక్షుల నడకలు వన్యప్రాణాల నేరాలపై అవగాహన, 8న ప్రత్యేక కార్యక్రమం జిల్లా కేంద్రంలో, 9వ తేదీన ప్లాస్టిక్ శుభ్రపరిచే, చిత్తడి నేలల అవగాహన కార్యక్రమం, పదవ తేదీన గ్రామపంచాయతీలో అవగాహన సమావేశాలు పోస్టర్ ఆవిష్కరణ, 11వ తేదీన వన దర్శిని, నేచురల్ తదితర కార్యక్రమాలు, 12వ తేదీన జిల్లాస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, షెడ్యూలు ప్రకారం ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె అనిల్ కుమార్, ఎఫ్డిఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహబూబాబాద్ కృష్ణవేణి, ఏడి సర్వే ల్యాండ్, పోలీస్ రెవెన్యూ, ఫారెస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గుడిసె లేని జిల్లాను చూడాలి

మొదటిపేజీ తరువాయి

ఆదిలాబాద్ బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేదవాడి కల నెరవేరుస్తూ ఆత్మగౌరవాన్ని కాపాడతామని, గుడిసెలు లేని ఆదివాసీ ప్రాంతాలు, ఆదిలాబాద్ జిల్లా కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు 1 లక్ష 20 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందని, ఆసిఫాబాద్ జిల్లాలోని కొలం కొరారి గ్రామపంచాయతీ కొత్తగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడంతో పాటు 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని, సెప్టెంబర్ 17వ తేదీన మరో 1 లక్ష ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2వ విడత కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా నుండి ప్రారంభించడం సంతోషంగా ఉందని, ప్రజల సమస్యలను మొక్కవోని దీక్షతో పరిష్కరిస్తామని తెలిపారు. పేదవాడు సొంత ఇంటిలో ఏ పరిస్థితులలోనూ ప్రశాంతంగా ఉండేలా అర్హులైన వారికి ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసి గిరిజన ప్రాంతాలలో ప్రత్యేకంగా 21 వేల పక్కా ఇండ్ల నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ అధికారుల సమన్వయంతో ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.హౌహౌఇందిరమ్మ ఇల్లు రాని ఆదివాసీలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, 100 శాతం అర్హులైన ఆదివాసీలకు ఇల్లు మంజూరు చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎలాంటి విభేదాలు లేకుండా, పార్టీలకు అతీతంగా పేదవాడు అనే ఒకే ఒక అర్హతతో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని, వివక్ష లేని సంక్షేమం, అభివృద్ధికి అందరితో కలిసి నడుస్తామని తెలిపారు. రాష్ట్ర మంత్రులు, అధికారులు తమ పరిధిలోని గిరిజన గూడాలలో పర్యటించి, ఆయా ప్రాంతాలలో గల గుడిసెలను గుర్తించి అర్హుల జాబితాను రూపొందించాలని, జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హుల వివరాలు సేకరించాలని తెలిపారు. 1 సంవత్సరంలో అర్హత గల ప్రతి ఒక్కరికి ఇల్లు కేటాయించి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 62 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని, జూన్ 15వ తేదీ నాటికి 75 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వరి ధాన్యం తో పాటు మొక్కజొన్న, జొన్న,హౌహౌపొద్దుతిరుగుడు పువ్వు పంటలు కొనుగోలు చేస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తడిచిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తామని, మద్దతు ధర చెల్లిస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి 1 వేయి ఇండ్లు కేటాయించి ప్రతి ఆదివాసి గ్రామం, గూడెంలలో అర్హులకు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 1 లక్ష 20 వేల ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని, ఇండ్ల కేటాయింపులో ఎలాంటి బేధాలు లేకుండా అర్హులైన నిరుపేదలకు కేటాయించి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను గుర్తించి పూర్తిచేసే విధంగా 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణ పరిస్థితిని బట్టి నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదవాడి భద్రత-భరోసా ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి నిర్వహణ సక్రమంగా చేపడుతూ, వాగ్దానాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి అనేక పథకాలను అమలుహౌహౌచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద మాట్లాడుతూ 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం పట్టించుకోని రేషన్ కార్డులు, కనీస వేతనం, పెన్షన్ లపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని, అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. అసంఘటిత కార్మిక రంగా అభివృద్ధి దిశగా కనీస వేతనాన్ని పెంపొందించడం జరిగిందని, నియోజకవర్గానికి ఒకటి చొప్పున 12 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను స్థాపించి నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధిహౌహౌకల్పించడం జరుగుతుందని, ప్రభుత్వ హయాంలో దాదాపు 1 లక్ష ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించడం జరిగిందని, సింగరేణి సంస్థలు మరిన్ని ఉద్యోగాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, పేద ప్రజల అవసరాలు తీరుస్తూ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల జీవితాలలో కూడు - గుడ్డ - గూడు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వ్యవసాయ సాగుకు నీరు అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం, అర్హులైన పోడు రైతులకు పోడు భూముల పట్టాలు అందించడం తోపాటు మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసి గూడాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి అర్హులకు అందించడం సంతోషంగా ఉందని, లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని తెలిపారు. సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పునరుద్ధరించి ఆదిలాబాద్ నేలను తడిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో ప్రారంభించిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని అనేక ప్రాజెక్టులు ప్రభుత్వ హయాంలో పూర్తి అయ్యాయని, ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ వైద్య కళాశాల గా నామకరణం చేయాలని, ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల ప్రాంతంలో విశ్వవిద్యాలయం కేటాయించాలని తెలిపారు. సిర్పూర్ కాగజ్నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, వివేక్ వెంకటస్వామి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీ దండే విటల్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ,మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆసిఫాబాద్ సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అడిషనల్ కలెక్టర్ యువరాజు మర్మాట్, ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా, ఆసిఫాబాద్ మాజీ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.112.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. చింతల మానేపల్లిలో 132/3 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు ఇచ్చాం అని సిఎం అన్నారు. ఆ లెక్కన ఇస్తే గూడేలలో ఉన్న ఆదివాసీలకు అందరికీ ఇవ్వలేమనే అభ్యర్థన వచ్చిందని, అందుకే ఆదివాసీ ప్రాంతానికి, గూడేలలో ఉన్న ఆదివాసీలు నివసించే ప్రాంతంలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన 4 లక్షల 500 ఇండ్లు కాకుండా.. గూడేలకు ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మళ్లీ కొత్త సంకల్పం తీసుకుంటున్నాం. రాష్ట్రం మొత్తం లో ప్రారంభించే ఇండ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మళ్లీ అదనంగా రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రాంతంనుంచే శ్రీకారం చుడుతున్నాం అన్నారు. లక్షల 50 వేల ఇండ్లకు అదనంగా రెండో విడతలో మరో రెండు లక్షల ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఆదివాసీ గూడేలలో గుడెసెల్లో ఉన్నోళ్లకు, లంబాడీ తండాల్లో ఉన్న గుడిసెల్లో ఉన్న వాళ్లకే ఇండ్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశాం. మొత్తం 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. జూన్ 15 నాటికి ఈ కొనుగోళ్లు పూర్తవుతాయి. మేం సేకరించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాలి. దీనికి కిషన్‌రెడ్డి సహకారం అందించాలి. వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధం చేస్తాం అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

## రాయదుర్గం భూముల ధరలకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి

నిర్వహించిన మరో భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు ధర పలికింది. ఆ వేలం ద్వారా టీజీఐఐసీకి రూ.1,490 కోట్ల ఆదాయం లభించింది. ÷ూజా వేలం, గత వేలం కలిపి రెండు విడతల్లో టీజీఐఐసీకి దాదాపు రూ.2,500 కోట్ల ఆదాయం సమకూరింది. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల కోసం పెట్టుబడిదారులు, సంస్థలు తీవ్ర పోటీ పడుతుండటంతో భూముల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.

## బాల్క సుమన్‌పై ఆస్తుల విధ్వంసం కేసు

మొదటిపేజీ తరువాయి

అధికారులు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్‌ను పోలీసు లు అరెస్ట్ చేశారు. అతనికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

మొదటిపేజీ తరువాయి

యాతో మాట్లా డుతూ.. ఆం ధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్ర హాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడు తున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు.టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

## నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్ చుట్టు పక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని మల్కాజ్ గిరి కమిషనరేట్ పోలీసులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు పరేడ్ గ్రౌండ్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నారు. బేగంపేట, సంగీత్ జంక్షన్, తిరుమలగిరి, బోయిన్ పల్లి వైపు వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోలని ఈ సందర్భంగా సూచించారు. రోడ్లపై పార్కింగ్ చేయరాదని చెప్పారు. వేడుకల్లో ప్రభుత్వ కార్యవర్గంతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజానీకం పాల్గొంటున్న సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలతో పాటు రద్దీ ఎక్కువగా ఉండటంతో.. ప్రయాణీకులు ఆ రూట్లలో మెట్రో ప్రయాణం ఎంచుకోవడం మేలని పోలీసులు సూచించారు. వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే వారు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వాటర్ బాటిల్ క్యారీ చేయాలని సలహా ఇచ్చారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు కుట్ర

మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. తెలంగాణలో సభ పెట్టుకో వచ్చన్నారు. అయితే తెలంగాణను కించపరిస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. చెట్టాపట్టాలు వేసుకున్నారని గుర్తు చేశారు. అలాంటి కేసీఆర్ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ వ్యతిరేకులను ఓడించేందుకు కేసీఆర్ అన్ని విధాల సహాయం చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో తెలంగాణలో కూటమి పోటీ చేసిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి వచ్చినా ఇంకెవరు వచ్చినా తెలంగాణలో వచ్చేది తమ ప్రభుత్వమే అని ఆయన జోస్యం చెప్పారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయ లేదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. అలాంటి వాళ్లు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతల తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎండగట్టారు.

# బాల్కపై ఆస్తుల విధ్వంసం కేసు

మొదటిపేజీ తరువాయి

అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రిఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలోకడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికితెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రిఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహనకల్పించాలని సీఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని సీఎం తెలిపారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటలసాగుతో పాటు అవసరమైనవిత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినసమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులనుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాడు ఇచ్చిన హామీలు.. వాటి ప్రస్తుతపరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకు కారణాలతో తనకు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తుల సమయంలో విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం సూచించారు. వడగాలులు, వరదల సమయంలోప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడువెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదలసమయంలోదెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతనవంతెనల నిర్మాణం, ఇతరపనులకువిపత్తునిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వ్యయం చేయాలని సీఎం సూచించారు. క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాలంలో రోడ్ పైవరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నీరు నిలిచే 141ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని, వాటి పురోగతిపైముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే11వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పూర్తి చేశామని, మిగతా వాటి పనులుకొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ పనులుయుద్ధప్రాతిపదికనచేపట్టాలని.. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీనియర్ అధికారి జయేశ్రంజన్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో సమస్యలపరిష్కారానికి ముగ్గురుకమిషనర్లు, మూడు నగరాల పోలీస్ కమిషనర్లుసమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. వర్షాభావపరిస్థితులునెలకొన్నాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు. పరిస్థితికితగినట్లు తాగు నీరు, విద్యుదుత్పత్తి, సాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలని సీఎం సూచించారు. గాలిదుమ్ములు, భారీ వర్షాలతోట్రాన్స్‌ఫార్మర్లుదెబ్బతిన్నపుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్షణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరానుపునరుద్ధరించాలని ఆదేశించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దిక్సూచిలా మార్చుకున్నామని, 'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు. సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు. ప్రగతికి చిరునామాగా మారిన తెలంగాణ అస్తిత్వం తిరిగి మరోసారి ప్రమాదంలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సమాజాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ హెచ్చరించారు. ప్రతీప శక్తుల నుండి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని కేసీఆర్ సూచించారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రక్షణ కవచంగా నిలుస్తుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. స్వరాష్ట్ర సాధనలోనూ, ఆ తర్వాతి పదేండ్ల పునర్నిర్మాణంలోనూ చూపిన స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలనీ కోరిన ఆయన.. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత గుణాత్మకంగా పెరిగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకోవాలనీ సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, వారిలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్న సంక్షేమం వ్యవసాయాభివృద్ధి నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించకూడదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం నిరంతరం ప్రగతి పథంలో దూసుకుపోవాలని, పచ్చని పాడి పంటలతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆకాంక్షించారు. రైతాంగం, శ్రమజీవులు, సబ్బండ వర్గాలు, సకల జనుల జీవితాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు కేసీఆర్ పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా పట్టివేత

మొదటిపేజీ తరువాయి

న్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని సీఐడీ చీఫ్ చారుసిన్హా వ్యాఖ్యానించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులను సీఐడీకి బదిలీ అయిన కేసులను విచారణ చేస్తున్నామని పేర్కొ న్నారు. ఈ కేసు పూర్తి వివరాలను చారుసిన్హా మీడియాకు వెల్ల డించారు. కరీంనగర్‌లో నమోదైన డాఫా బెట్ కేసును ఛేదించా మని తెలిపారు. 46 మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్‌ను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. ఈ కేసులో ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ఆర్గనైజర్లు రోజుకు రూ.8 నుంచి రూ.10 లక్షలు సంపాదిస్తు న్నారని అన్నారు. 40 మంది అధికారులు ఈ కేసును విచారణ చేశారని వెల్లడించారు. 15 రోజుల సీఐడీ ఆపరేషన్‌లో ఢిల్లీ, గుజరాత్, పంజాబ్‌లో 11 మందిని అరెస్ట్ చేశారని చెప్పారు. ఇది ఒక ఇంటర్నేషనల్ బెట్టింగ్ దందా అని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో దేశవ్యాప్తంగా ఆపరేషన్ చేసి నిందితులను అరెస్ట్ చేశా మని చారుసిన్హా వివరించారు. ఈ డాఫా బెట్‌పై 8 రాష్ట్రాల్లో 225 ఫిర్యాదులు, 73 క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్లపై 414 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. 108 ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్‌లను గుర్తించి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిం చామని తెలిపారు. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల సమన్వ యంతో 37 ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్లు ఉన్నాయని వివరించారు. తెలం గాణలో మాత్రమే అందుబాటులో ఉండేలా జియో ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. 25 మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు కౌన్సెలింగ్ చేశామని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లు యెన్సర్లకు ఒక్క ఛాన్స్ ఇచ్చామని చెప్పారు. వారికి కౌన్సెలింగ్ చేశామని, మళ్లీ రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో 414 కేసులు నమోదు చేశామని, 108 బెట్టింగ్ యాప్‌లు బ్లాక్ చేశామని సీఐడీ చీఫ్ చారుసిన్హా పేర్కొన్నారు.

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి

బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ సభను గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు.



# 'ఓటుబ్యాంకు' రాజకీయాల్లో 'బలిపశువులు' ముదిరాజులు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తాజా SEEEPC నివేదిక ప్రకారం, తెలంగాణలోని 3.55 కోట్ల జనాభాలో ముదిరాజ్ (ముదిరాజ్, ముత్రాసి, తెనుగు) సమాజం 7.4 శాతంతో రాష్ట్రంలోనే మూడవ అతిపెద్ద కులంగా (మొదటి స్థానంలో మాదిగ, రెండవ స్థానంలో షేక్-ముస్లిం), బీసీ కులాలన్నిం టిలోనూ 13.5 శాతంతో అగ్రగామిగా నిలిచింది. జనాభా దామాషా ప్రకారం ఈ పాటికి తెలంగాణ అసెంబ్లీలో కనీసం ఎనిమిది నుండి తొమ్మి ది మంది ముదిరాజ్ బిడ్డలు శాసనసభ్య లుగా గర్జించా ల్సింది. కానీ, వర్తమాన చట్టసభల్లో కనిపిస్తున్న దృశ్యం అత్యంత దయ నీయం! నాడు ఈటల రాజేందర్, నేడు వాకిటి శ్రీహరి ముదిరాజ్ వంటి ఒకరిద్దరు నాయకులతోనే ఈ మహాసముద్రం లాంటి సామాజికవర్గం నీటిబొట్టు పరిమాణంలో కుదించుకు పోయి మరుగుజ్జులా మారిపోయింది. శాసనమండలిలో తొలి ఎనిమి దేళ్లు కనీసం ఒక్క సభ్యుడు కూడా లేని దుస్థితి నుండి, నేడు డాక్టర్ బండా ప్రకాష్ ఒక్కరికే పరిమితమైన తీరు ఈ వివక్షకు అద్దం పడుతోంది. కేవలం చట్టసభలే కాదు... టీఎస్పీ ఎస్సీ, బీసీ కమిషన్, సమాచార కమిషన్ వంటి రాజ్యాంగ బద్ధమైన సంస్థల్లో కూడా అటు నిన్నటి బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ఇటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ ముదిరాజులకు కనీస ప్రాతినిధ్యం కల్పించకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. బీసీల లోనే అత్యధిక జనాభా ఉన్న ఈ సమాజానికి, బీసీల మంచిచెడ్డ లను విచారిం చేందుకు ఏర్పాటు చేసుకున్న బీసీ కమిషన్ లోనూ కనీసం సభ్యుడిగా కూడా చోటు దక్కకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట!

> తెలంగాణ సామాజిక ముఖచిత్రంలో సముద్రమంత జనాభా ఉండి కూడా, అధికార పీఠాల ముందు నీటిబొట్టులా కరిగిపోతున్న ఒక మహాసముద్రం 'ముదిరాజ్' సమాజం! చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం కనీసం ఎనిమిది నుండి తొమ్మిది మంది ముదిరాజ్ బిడ్డలు శాసనసభ్యులుగా అసెంబ్లీలో గర్జించాల్సింది పోయి.. నేడు కేవలం ఒకే ఒక్కడితో చట్టసభల ప్రాతినిధ్యం వెక్కిరిస్తుంటే, ఈ జాతి గుండెల్లో రగులుతున్న ఆవేదన అంతా ఇంతా కాదు!
>
> నిన్న ఈటల రాజేందర్, నేడు వాకిటి శ్రీహరి, డాక్టర్ బండా ప్రకాష్.. ఇలా వేళ్లమీద లెక్కపెట్టే ఒకరిద్దరు నాయకులతోనే ఇంతటి మహాసముదాయాన్ని మరుగుజ్జుగా మార్చేయడం పాలకుల కుట్ర కాదా? 40 మంది ఉండే శాసనమండలిలో తొలి ఎనిమిదేళ్లు అసలు ముదిరాజ్ అన్న పదమే వినపడకుండా చేసిన దయనీయ స్థితి పాలకుల వివక్షకు సజీవ సాక్ష్యం. కేవలం రాజకీయాలే కాదు.. టీఎస్పీఎస్సీ, సమాచార కమిషన్, చివరకు తమ సొంత హక్కులను రక్షించాల్సిన బీసీ కమిషన్లో కూడా కనీసం 'సభ్యుడిగా' కూడా ముదిరాజులకు చోటు దక్కకపోవడం పాలకుల అహంకారానికి, నిర్లక్ష్యానికి పరాకాష్ట!
>
> **కానీ ఆధిపత్యకులాలకు చెందిన పాలకులారా ... గుర్తుంచుకోండి !**
>
> ముదిరాజులు కేవలం జెండాలు మోసే కూలీలు కాదు, పల్లకీలు మోసే బోయీలు అంతకన్నా కాదు! గత ఎన్నికల్లో తక్కువ ఓట్ల తేడాతో అప్పటి అజేయమైన అధికార పార్టీ (బీఆర్ఎస్) కుప్పకూలిపోవడానికి ముదిరాజ్ ఓటర్ల గుండెల్లో రేగిన ఈ ఆగ్రహ జ్వాలలే కారణమనే నిజాన్ని చరిత్ర ఇప్పటికే సువర్ణాక్షరాలతో లిఖించింది. తమకు టికెట్లు నిరాకరించి, తమ నాయకులను అవమానించిన అహంకార పాలకులకు తమ ఓటు బ్యాంకుతో ముదిరాజులు తమ రాజకీయ విశ్వరూపాన్ని, ప్రతాపాన్ని చూపించారు. ఇక ఎంతకాలం ఈ బానిసత్వం? ఎంతకాలం ఈ రాజకీయ పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం? కేవలం ఎన్నికలప్పుడు గుర్తొచ్చే ఓటుబ్యాంకుగా ముదిరాజులు ఇంకా ఎంతకాలం మిగిలిపోవాలి?
>
> తమకున్న 5.2 శాతం తిరుగులేని ఓటింగ్ బలానికి తోడుగా.. మాదిగ, గొల్ల-కురుమ, యాదవ, గౌడ వంటి ఇతర వెనుకబడిన వర్గాలతోనూ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలతోనూ ఒక బలమైన సామాజిక విప్లవ కూటమిని నిర్మించగలిగితే, తెలంగాణ రాజకీయాలను శాసించే ఏకైక నిర్ణయాత్మక శక్తిగా ముదిరాజ్ సమాజం అవతరిస్తుంది. తెలంగాణ గడ్డపై బహుజన రాజ్య స్థాపనకు ఈ కూటమే దిక్సూచి కాగలదు! సీట్ల కోసం 'యాచించే' స్థాయి నుండి, తమ బలమైన ఓటుశక్తితో పాలకులను 'శాసించే' స్థాయికి ముదిరాజ్ సామాజికవర్గం ఎలా ఎదగాలనే అంశంపై.. మన కళ్లముందున్న వాస్తవాలు, గణాంకాలు, మరియు వ్యూహాత్మక అవకాశాలతో కూడిన సమగ్ర విశ్లేషణే ఈ వ్యాసం...
>
> **– పిట్టల రవీందర్**

గత ఎన్నికల్లో తక్కువ ఓట్ల తేడాతో అప్పటి అధికార పార్టీ (బీఆర్ఎస్) కుప్పకూలి పోవడానికి ముదిరాజ్ ఓటర్ల ఆగ్రహమే కారణమనే నిజాన్ని చరిత్ర నమోదుచేసుకున్నది. తమకు టికెట్లు నిరాకరించి, తమ నాయకులను అవమానించిన పాలకులకు తమ ఓటు బ్యాంకుతో ముదిరాజులు తమ రాజకీయ విశ్వరూపాన్ని చూపించారు. అయినా... ఇంతటి సంఖ్యాబలం, గెలుపోటము లను నియంత్రించగలిగే 'ఓటింగ్ మహాశక్తి' ఉండి కూడా ముదిరాజులు ఎందుకు వెనుకబడిపోతున్నారు? ఎందుకంటే, వివిధ రాజకీయ పార్టీల అజెండాల వెనుక ముదిరాజ్ ఓట్లు నిట్టనిలువుగా చీలిపోతున్నాయి. తమ స్వార్థపూరిత ప్రయోజనాలకోసం, పదవుల కోసం వివిధ పార్టీలకు ఊడిగం చేస్తున్న నాయకుల ఆధీనంలోనే ప్రధానమైన కులసంఘా లన్నీ చిక్కుకుని ఉన్నాయి. తరతరాలుగా పార్టీల జెండాలు మోస్తూ, వారి పల్లకీలు మోస్తున్న ముదిరాజ్ సంఘాలకు చెందిన నాయకులు ముదిరాజుల సంఖ్యాబలాన్ని ప్రదర్శించి తమ రాజకీయపబ్బం గడుపుకుంటున్నారు. హైదరాబాద్ జలవిహార్ వేదికగా జరిగిన "ముదిరాజ్ సింహావలోకనం" సదస్సు ఇదే నిజాన్ని మరోసారి బలంగా గుర్తుకు చేసింది. రాజకీయనాయకులు తమ స్వార్థం కోసం ముదిరాజుల ఐక్యతను నిట్టనిలువునా చీల్చి, వారి శక్తిని బలహీనపరుస్తున్నారని ఈ సదస్సు హెచ్చరించింది.

ఇక ఎంతకాలం ఇట్లాంటి స్వార్థపూరితమైన రాజకీయపార్టీలకు జాతి ప్రయోజనాలను తాకట్టుపెట్టే నాయకత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం? ఇక ఎంతకాలం కేవలం ఓటుబ్యాంకుగా మిగిలిపోవడం? పాలకుల వివక్షను బద్దలు కొట్టాలంటే, ముదిరాజులు వివిధ పార్టీల బానిసత్వ సంకెళ్లను తెంచుకుని, తమదైన అస్తిత్వంతో ఒక "స్వతంత్ర రాజకీయ శక్తిగా" ఏకతాటిపైకి రావాల్సిన చారిత్రక అవసరం ఆసన్నమైంది. తమ 5.2 శాతం ఓటింగ్ బలానికి తోడుగా... మాదిగ, గొల్ల-కురుమ, యాదవ, గౌడ వంటి ఇతర వెనుకబడిన వర్గాలతోనూ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలతోనూ ఒక బలమైన సామాజిక కూటమిని నిర్మించగలిగితే, తెలంగాణ రాజకీయాలను శాసించే నిర్ణయాత్మక శక్తిగా ముదిరాజ్ సమాజం అవతరిస్తుంది. తమిళనాడులో చిన్న పార్టీలు ఇటీవల చూపిన ప్రభావాన్ని మించి, తెలంగాణ గడ్డపై బహుజన రాజ్య స్థాపనకు ఈ కూటమి దిక్సూచి కాగలదు. తెలంగాణ రాజకీయాల్లో సీట్లకోసం 'యాచించే' స్థాయి నుండి తమబలమైన ఓటుశక్తిని ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయపార్టీలను 'శాసించే' స్థాయికి ముదిరాజ్ సామాజికవర్గం ఎదిగేందుకు అందుబాటులోఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి ఉన్నది.

తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 3.55 కోట్ల జనాభా (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కులాలవారీ జనాభా లెక్కల నివేదిక ఆధారంగా) ముదిరాజ్ సామాజికవర్గం (ముదిరాజ్, ముత్రాసి, తెనుగు) జనాభా 7.4 శాతంగా ఉన్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రాజుజుజ్జూజ నివేదిక స్పష్టం చేసింది. రాష్ట్ర జనాభాలో మాదిగ కులం 10.4 శాతం జనాభాతో అత్యధికమైన జనాభాను కలిగిన కులంగా నమోదుకాగా, ముస్లీం సామాజికవర్గానికి చెందిన షేక్-ముస్లీంలు 7.9 శాతం జనాభాతో రెండవస్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానంలో ముదిరాజులు 7.46 స్థానంతో మూడవ అతిపెద్ద కులంగా ఉన్నారు. రాష్ట్రంలో వెనకబడిన తరగతులకు చెందిన 135 కులాల జనాభా (మొత్తం జనాభాలో 46శాతం) లో ముదిరాజులు అత్యధికంగా 13.5 శాతం జనాభా సంఖ్యను కలిగిఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల సంఖ్యలో ముదిరాజులు కేంద్ర ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం 5.2 శాతం ఓట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫలితంగా ముదిరాజ్ ఓటర్లందరూ మూకుమ్మడిగా ఎన్నికల్లో ఎవరికి అనుకూలంగా తమ ఓట్లను వినియోగిస్తే, ఆ పార్టీలే విజయాన్ని సాధించగలిగే అవకాశాలుంటాయి. ఇటీవల తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టి.వి.కె. పార్టీ సాధించిన ఓట్ల ఆధిక్యత కేవలం 3.8 శాతం కాగా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో చరిత్రాత్మకమైన విజయాన్ని నమోదు చేసుకున్న బిజేపీ సాధించిన ఓట్ల ఆధిక్యత కూడా కేవలం 4.76 శాతం మాత్రమే. గత ఎన్నికల్లో తెలంగాణలోనూ అప్పటి అధికారపార్టీ బిఆర్ఎస్ పై ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ సాధించిన ఆధిక్యం కేవలం 1.8 శాతం ఓట్ల తేడామాత్రమే ఉన్నట్లు బీఆర్ఎస్ పార్టీ పదేపదే గుర్తుకుచేస్తుంటుంది. అంతర్గత సమావేశాల్లోనూ పార్టీకి చెందిన అధినాయకత్వం ముదిరాజుల పట్ల తాము అధికారంలోఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాలు వ్యవహరించిన నిర్లక్ష్యవైఖరిని సమీక్షించుకున్నప్పటికీ, అందుకు సంబంధించిన దిద్దుబాటు చర్యలేవీ ఆ పార్టీ తీసుకుంటున్న దాఖలాలు కనిపించవు. అంటే ... తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం ఓట్లలో 5.2 శాతం బలాన్ని కలిగిఉన్న ముదిరాజ్ సామాజికవర్గం తలుచుకుంటే ... ఒక పార్టీని అధికారం నుండి గద్దె దింపడానికిగానీ, మరొకపార్టీని అధికారంలోకి తీసుకురాగలిగే శక్తిని కలిగిఉన్నట్లు స్పష్టం అవుతున్నది. అయితే ముదిరాజులు స్వీయఅస్తిత్వ రాజకీయ శక్తికి ఎదిగినప్పుడే ఇది సాధ్యపడుతుందనేది మరువకూడని వాస్తవం.

రాజకీయంగానూ, పాలనలోనూ, ప్రాతినిధ్యంలోనూ ముదిరాజుల జనాభాకు తగినట్లుగా ఎలాంటి ప్రాధాన్యత కనిపించదు. ముదిరాజుల జనాభా దామాషా ప్రకారం తెలంగాణ అసెంబ్లీలో కనీసం ఎనమిది లేదా తొమ్మిది మంది శాసనసభ్యులు ఉండాల్సిఉండగా ప్రస్తుతం కేవలం ఒకేఒక్కరు (వాకిటి శ్రీహరి ముదిరాజ్) మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా గడచిన పది సంవత్సరాలలో (2014-2023) కూడా రాష్ట్ర అసెంబ్లీలో ఒకే ఒక్కరు (ఈటల రాజేందర్) ప్రాతినిధ్యం వహించారు. 40 మంది సభ్యుల సంఖ్యను కలిగిఉన్న తెలంగాణ శాసన మండలిలో తొలి ఎనమిది సంవత్సరాలకాలానికి కనీసం ఒక్కరు కూడా సభ్యులుగా లేరు. ప్రస్తుతం కూడా ఒకే ఒక్కరు (డాక్టర్ బండా ప్రకాష్) సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన గడచిన రెండున్నర సంవత్సరాలకాలంలో పలుమార్లు ఎమ్మెల్సీల ఎంపిక జరిగినా వారిలో కనీసం ఒక్క ముదిరాజుకు కూడా ఆ పార్టీ అవకాశం కల్పించలేదు. ముదిరాజులకు పాలనలోనూ, ప్రభుత్వంలోనూ భాగస్వామ్యాన్ని కల్పించడంలో గతంలో బీఆర్ఎస్ అనుసరించిన నిర్లక్ష్యవైఖరినే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ కూడా అనుసరిస్తున్నదనడంలో సందేహం లేదు. ముదిరాజ్ కులానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాన కులసంఘాలకు చెందిన నాయకులు ఏదోఒక పార్టీకి అనుబంధంగా పనిచేయడం లేదా స్వతంత్రంగా పనిచేస్తామని ప్రారంభించుకున్న కులసంఘాలు అధికారపార్టీకి చెందిన ముదిరాజ్ కులనాయకుల పంచనచేరి, వారికనుసన్నల్లో మెదలడం లాంటి కారణాలవల్ల రాజకీయపార్టీలు ముదిరాజులను దశాబ్దాలతరబడి యధేచ్ఛగా తమ ఓటుబ్యాంకు రాజకీయాలకు బలిపశువులుగా ఉపయోగించుకోగలుగుతున్నాయనే మరొకవాస్తవంగా చెప్పక తప్పదు.

ఇక పార్లమెంటులోనూ ఇప్పటివరకూ గడచిన 12 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ నుండి డాక్టర్ బండా ప్రకాశ్ మూడు సంవత్సరాలపాటు రాజ్యసభ సభ్యునిగా కొనసాగితే, ప్రస్తుతం బిజేపీ నుండి ఈటల రాజేందర్ లోకసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చట్టసభల్లో ముదిరాజుల ప్రాతినిధ్యం ఇంతదీనాతిదీనంగా ఉంటే ... రాష్ట్రప్రభుత్వం నామినేట్ చేసే కార్పొరేషన్ చైర్మన్ల విషయంలోనూ ముదిరాజుల ప్రాతినిధ్యం మరింత దయనీయంగా ఉన్నది. రాష్ట్రం పరిధిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే టిఎస్పీఎస్సీ, సమాచార కమీషనర్లు, బీసీ కమీషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థల్లో తెలంగాణ ఏర్పాటైన గడచిన 12 సంవత్సరాలల ముదిరాజులకు కనీస ప్రాతినిధ్యం కూడా రాష్ట్రంలో అధికారం అనుభవించిన టిఆర్ఎస్/బీఆర్ఎస్ పార్టీగానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీగానీ కనీసం సభ్యులుగా కూడా ప్రాతినిధ్యం కల్పించలేదు. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, బీసీలలో అత్యధిక జనాభా సంఖ్యను కలిగిఉన్న ముదిరాజులకు బీసీ కమీషన్ చైర్మెన్ పదవిని ఇవ్వాల్సిఉండగా, ఇప్పటివరకూ నియమించిన మూడు కమీషన్లలోనూ కనీసం సభ్యులుగా ఒక్కరికి కూడా అవకాశాలను కల్పించలేదు. ఇక రాష్ట్రంలోని అనేక కార్పోరేషన్లకు చైర్మెన్లుగా కూడా ముదిరాజులకు ఎక్కడా చోటుదక్కడంలేదు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ కు చైర్మెన్గ గా స్వల్పకాలం (ఎనమిది నెలలు ) మాత్రమే అవకాశాన్ని కల్పించగా, ఈ ప్రభుత్వ పాలనలో కేవలం ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ పదివిని మాత్రమే ఇచ్చారు. ఈ పరిస్థితులను పరిశీలించినప్పుడు ఈ ఆధిపత్య కులాలకు చెందిన పాలకులు ముదిరాజులను కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే చూస్తున్నారు. వీరికి కనీస రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పించడానికి ఏ పాలక పార్టీకూడా కనీస చొరవను ప్రదర్శించడంలేదు. గతంలో టిఆర్ఎస్/బిఆర్ఎస్ పార్టీగానీ, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీగానీ ముదిరాజులను రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కడంలో ఒకేరకమైన బుద్ధిపూర్వక విస్మరణను, ప్రయత్నపూర్వకమైన అణచివేత విధానాలను అనుసరిస్తున్నట్లు స్పష్టంగా తేటతెల్లం అవుతున్నది.

ఈ పరిణామాల నేపథ్యంలో ... రాష్ట్రంలోని బీసీలలో అత్యధిక జనాభా సంఖ్యను కలిగిఉన్న ముదిరాజులు ఒక రాజకీయశక్తిగా ఎదగడానికి ఇతర పార్టీలమీద ఆధారపడేబదులుగా తామే ఒక రాజకీయశక్తిగా నిలదొక్కుకోవడం ఒక్కటే మార్గమనే అభిప్రాయాన్ని ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని జలవిహార్ లో "ముదిరాజ్ విద్యావంతుల వేదిక" ఆధ్వర్యంలో నిర్వహించిన "ముదిరాజ్ సింహావలోకనం" సదస్సులో ప్రసంగించిన అనేకమంది ఉపన్యాసకులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. తరతరాలుగా ఇతర పార్టీలకు ఊడిగం చేస్తున్నా ముదిరాజులకు సరైన రాజకీయ ప్రాధాన్యత, ప్రాతినిధ్యం లభించడంలేదని వారు ఈ సందర్భంగా వాపోయారు. గత ఎన్నికల సమయంలో అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ తక్కువ ఓట్ల తేడాతోనే ఓడిపోయిన ఉదంతాన్ని వీరు ఈ సందర్భంగా గుర్తుకు చేస్తున్నారు. గత ఎన్నికల్లో అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ సామాజికవర్గం నుండి కనీసం ఒక్కరికి కూడా పార్టీ తరఫున అసెంబ్లీఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ ను కేటాయించకపోవడం, అంతకుముందు రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యునిగా కొనసాగిన ఈటల రాజేందర్ ను పార్టీ నుండి బర్తరఫ్ చేయడం, రాజ్యసభ సభ్యునిగా ఉన్న డాక్టర్ బండా ప్రకాశ్ ను రాజీనామా చేయించి, శాసనమండలి సభ్యునిగా నియమించి, హామీ ఇచ్చిన మంత్రిపదవి కేటాయించకపోవడం, నామినేటెడ్ పదవుల్లో ముదిరాజులకు ఎలాంటి అవకాశాలను కల్పించకపోవడం ... లాంటి కారణాలవల్ల ముదిరాజులు అధికార బీఆర్ఎస్ పార్టీని కాదని, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓట్లు వేసారు.

అయితే ... ముదిరాజులు వివిధ పార్టీలకు అనుబంధంగా చీలిపోవడంవల్ల వీరు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 5.2 శాతం ఓట్లు మూడు ప్రధాన పార్టీల మధ్యన (టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి) నిట్టనిలువుగా చీలిపోతున్నాయి. ముదిరాజుల ఓట్లు పార్టీలవారీగా చీలిపోయి రాజకీయంగా బలహీనపడకుండా చూడగలిగే సర్వస్వతంత్ర రాజకీయశక్తిగా ముదిరాజ్ సామాజికవర్గాన్ని ఏకతాటిపై నిలబెట్టగలిగితే ... స్వంతంగా తమవద్దనే ఉన్న 5.2 శాతం ఓట్లకు తోడుగా ఇతర బీసీకులాలను, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలను సమీకరించుకోగలిగితే తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయాలను శాసించగలిగే నిర్ణయాత్మక శక్తిగా ఈ కులాల కూటమి నిలదొక్కుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు, సిద్ధిపేట, మెదక్, నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మహబూబ్ నగర్ లాంటి పది జిల్లాలకు చెందిన సుమారు 35 అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో ముదిరాజుల జనాభా సంఖ్య పది నుండి 20 శాతాన్ని మించి ఉన్నది. ఈ నియోజవర్గాలలో ఎన్నికల ఫలితాలను, అభ్యర్థుల గెలుపు, ఓటములను నిర్ణయించగలిగే శక్తిని ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు సీరియస్ గా ప్రభావితం చేయగలరు. ఈ నియోజవర్గాలలోని రిజర్వు నియోజకవర్గాలను వదిలిపెట్టి, ఇతర నియోజకవర్గాలలో మాదిగ, గొల్ల-కురుమ, యాదవ, గౌడ లాంటి బీసీ సామాజికవర్గాలతో పరస్పర ఓట్ల బదలాయింపునకు సంబంధించిన అవగాహన కుదుర్చుకోగలిగితే ... ముదిరాజుల నాయకత్వంలోని బీసీ సామాజికవర్గాల ప్రతినిధులు ఈ రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగే నిర్ణయాత్మక స్థానంలో నిలబడతారు. తెలంగాణలోని బీసీ జనాబాలో అత్యధిక జనాభా సంఖ్యను కలిగిఉన్న ముదిరాజులకే ఈ మార్పుకు నాయకత్వం వహించాల్సిన బాధ్యత, కర్తవ్యంతోపాటు అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## పూర్వ విద్యార్థుల కలయిక మధురమైన జ్ఞాపకాల మూట

### సంబరాల సంతోషాలతో ఆత్మీయ విద్యార్థుల సమ్మేళనం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, జూన్ 1 : మూడు దశాబ్దాల క్రితం పాఠశాల క్లాసులలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు "ఆత్మీయ సమ్మేళనం" ఆదివారం కలిపినవేళ ఒకరినొకరు ప్రేమతో పలకరించుకుంటూ ఆనందోత్సహాల మధ్య సాగింది రామగుండం పట్టణ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్ చెందిన విద్యార్థులు ఆత్మీయ సద నం ద్వారా ఒకే వేదికపై కలిసి యోగక్షేమాలను కుటుంబ పరిస్థితులను ఎవరు ఎక్కడ ఉంటున్నారు చిరునామాలను ఆత్మీయతతో తెలుసుకుంటూ మురిసి పోయారు చదువుకున్న సమయంలో పరీక్షల టెన్షన్లు ఆనాటి అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ వయస్సు మళ్ళిన నాటి బాల్యంలోకి తీసుకెళ్లింది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేదిక ఈ వేదికకు ఆనాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి పట్టు శాలువాలతో సత్కరించి గురువుల ఆశీస్సులను పూర్వ విద్యార్థులు తీసుకోవడం గురు భావం పట్ల ఉన్న బాధ్యతను గుర్తు చేసింది ఆత్మీయ సమ్మేళనం కు హాజరైన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు అలాగే పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం అందించాలని నిర్ణయాన్ని ప్రకటించి పాఠశాల పట్ల ఉన్న ప్రేమ అభిమానాలను చాటారు అనంతరం సహ పంక్తిభోజనాలతో మధుర జ్ఞాపకాల మూటలను మూటగట్టుకుని పూర్వ విద్యార్థులు తిరుగుపైనమయ్యారు ఈ సంబరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు పసునూరి



శంకరయ్య మత్తంగిరి మధురాక్షివిద్యార్థులు తూండ్ల శ్రీనివాస్ పటేల్ ఉప్పరి లక్ష్మణ్ మంతెన శ్రీకాంత్ ముదిరి శ్రీనివాస్ దావు మురళి మోహన్ దేగల తిరుపతి ఓదెల రాజ మొగిలి సాదిక్ పాషా మల్లేష్ భాస్కర్ గంగారాం బ్రహ్మం సలీం సుజాత సునీత ప్రసన్న లక్ష్మి విజయలక్ష్మి ప్రభావతి పద్మ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఆటపాటలతో సాగిన ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థుల మనసుల్లో బాల్యపు గుర్తుల ను నింపింది

## మంత్రి ఇలాకాలో రైతుల ఆందోళన

**- టేక్మల్ లో ధాన్యం కొనకపోతే రైతులతో కలెక్టరేట్ ముట్టడిస్తాం!**

**- జిల్లా బీఆర్ఎస్ యువజన విభాగం కార్యదర్శి వినాయకోటి భాస్కర్..**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



టేక్మాల్, జూన్ 01 : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుండటంతో టేక్మాల్ మండల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ ధర్నాకు జిల్లా బీఆర్ఎస్ యువజన విభాగం కార్యదర్శి నాయికోటి భాస్కర్ హాజరై రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాయికోటి భాస్కర్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నదాతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తూకం వేయడంలో ఆలస్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే ఎండకు ఎండి, వానకు తడిసి ధాన్యం రంగు మారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారుల తీరుపై విసిగిపోయిన రైతులు, తమ ఆవేదనను తెలియజేసేందుకు ధాన్యం కుప్పలకు నిప్పు అంటించే ప్రయత్నం చేశారు. దీనిని గమనించిన అధికారులు ఎంపిడిఓ రియాజుద్దీన్ తాసిల్దార్ తులసీరామ్ పోలీస్ సిబ్బంది కలిసి ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కమ్మరి సిద్ధయ్య సాదు కిషన్,బోట్ల సత్యం,రైతులు బాలకృష్ణ శ్రీరామ్. పోచయ్య గణేష్. శోభన్. ఎల్లప్ప. అంజయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# గోలేటిలో 'అమ్మ మాట అంగన్వాడి బాట'

## పాల్గొన్న మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, జూన్ 1: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-4లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా వచ్చిన రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు 'అమ్మ మాట- అంగన్వాడి బాట' కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలు పునఃప్రారంభమైన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నిరుపేద కుటుంబాలు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక సౌకర్యాలతో నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించను న్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తున్నా మని, పిల్లలకు 'అమ్మ ముద్ద' పేరుతో అల్పాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేసి, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి వేతనాల పెంపు దిశగా కూడా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పిల్లలే నిజమైన ఆస్తి అని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలను ప్లే స్కూళ్లు, అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి మంచి అలవాట్లు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల గిరిజన కుటుంబాలకు చెందిన సుమారు వెయ్యి మందికి హైదరాబాద్ నగరాన్ని సందర్శించే అవకాశం కల్పిస్తామని మంత్రి జూపల్లి



కృష్ణారావు ప్రకటించారు. ఎన్నడూ హైదరాబాద్ చూడని గిరిజనులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. మొదటగా జిల్లా కలెక్టర్ హరిత అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో, అంగన్వాడి టీచర్స్‌తో మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, గోలేటి సర్పంచ్ అజ్మీరా బాబురావు, ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంబ్లే అనిల్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ఇరుకుల్ల మంగ, తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తోంది

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
### ఇందిరమ్మ ఇళ్లు, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి.

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాటారం, జూన్ 1: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో అమలు చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని దన్వాడ గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, గృహ నిర్మాణం, ప్రజలకు అవసరమైన సేవల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహనిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర సర్కారు నల్ల చట్టాలను తరిమికొట్టేందుకె రైతాంగ పోరు

## గత పోరాటాలు మనకు స్ఫూర్తి :: ఏఐకేఎంఎస్ రాష్ట్రనేత వెంకన్న





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం మే 31 : పెద్దపెల్లి జిల్లా రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాలుగవ మహాసభ అంతర్గాం మండలం పెద్దంపేట భగత్ సింగ్ భవన్లో నిర్వహించారు. ఈ సభ కు ముందు జిల్లా అధ్యక్షులు మెరుగు చంద్రయ్య జండా ఇష్కరణ చేసిన అనంతరం రెండు నిమిషాలు అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు మహాసభకు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మెరుగు చంద్రయ్య కొల్లూరి మల్లేష్ గుండేటి మల్లేశం అధ్యక్ష వర్గంగా వ్యవ హరించారు జర్నలిస్ట్ కోల లక్ష్మణ్ ప్రారంభోపన్యాసం చేయగా ముఖ్యవక్తులుగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ భారత దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వేచ్ఛ ఒప్పందా లతోటి భారత వ్యవసాయ రంగాన్ని బహుళ జాతి సంస్థలకు అప్పగించే కుట్రలకు ఒడిగడుతుం దన్నారు ఇక్కడ ఉన్న ఉత్పత్తులకు అన్నింటికీ సబ్సిడీలు లేవని పంటలకు బిట్టుబాటు ధర లేవని రైతాంగానికి ఇచ్చేటటువంటి సబ్సిడీలు అన్ని రద్దుచేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని వెంకన్న అన్నారు రాష్ట్రంలో రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి దున్నేవాణికే భూమి కావాలని అనేక త్యాగాలతో సాధించుకున్న పోడు భూములకు పట్టాలు కావాలని రైతాంగం పండించిన పంటలకు ఎంఎస్పి ప్రకారంగా గిట్టుబాటుధరల చట్టం కావాలని పోరాడుతున్నామని గుర్తు చేశారు భూస్వామ్య పెట్టుబడి విధానాలకు వ్యతిరేకంగా ఫారెస్ట్ పటేల్ పట్వారిల దోపిడీలకు వ్యతిరేకంగా నిత్య నిర్బంధా లను ఎదుర్కొని అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు అడవి హక్కుల చట్టం 170 యాక్ట్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా నూతన అడవి సంరక్షణ పేరుతో చట్టాలనుతుంగలో తొక్కి దేశంలో ఉన్న భూములను అడవులను అందులో ఉన్న ఖనిజ సంపదను ప్రభుత్వ రంగ పరిశ్రమలను బహుళ జాతి కంపెనీలకు ప్రైవేట్ కంపెనీ లకు ఆదాని అంబానీలకు ప్రభుత్వాలు తాకట్టు పెడుతున్నాయని వెంకన్న ఆరోపించారు అందుకే అన్ని వర్గాల ప్రజలు రైతు కూలీలు ఐక్యమై రైతాంగ సమస్యల పరిష్కారంకోసం సమరశీల పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ సభలో అరుణోదయ రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న కళాబృందం ఆటపాటలతో ఉత్తేజపరిచాయి సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం లాల్ కుమార్ రాష్ట్ర నాయకులు రత్నం తిరుపతి జిల్లా నాయకులు ఐ రాజేశం గుండు రాజయ్య కాదాసీ లింగమూర్తి ఎల్ శంకర్ వార్డు సభ్యులు మాలం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- మారుపేర్ల సమస్య, మెడికల్ బోర్డు అంశాల పరిష్కారానికి కృషి - డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి**

**- కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఐరేని ఉదయ్ కుమార్ లకు ఘన సన్మానం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని, జూన్ 1 : సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల (అలియాస్) సమస్యతో పాటు మెడికల్ బోర్డు నిర్వహణ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఈపీ ఆపరేటర్స్ యూజీ ఆల్ ట్రేడ్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి హామీ ఇచ్చారు. సోమవారం ఇల్లెందు గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ ఇండియా మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఎండబ్ల్యూఎఫ్) అఖిల భారత ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఐరేని ఉదయ్ కుమార్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఐరేని ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు సమావేశాలను త్వరగా నిర్వహించాలని డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారిని కోరారు. దీనిపై స్పందించిన డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, కార్మికుల సమస్యల పట్ల తాను సానుకూలంగా ఉన్నానని, ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేలా





కృషి చేస్తానని తెలిపారు. సింగరేణి కార్మికులకు త్వరలోనే తీపి కబురు అందేలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఏఐఎండబ్ల్యూఎఫ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఐరేని ఉదయ్ కుమార్‌లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కూరి రవీందర్ రెడ్డి, కూచన అశోక్, కటకం కమలాకర్, శంకర్‌ధయాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# బోరె తిరుపతి కుటుంబానికి అండగా ఉంటాం

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, మే 31 : తెలంగాణ ఉద్యమకారుడు బోరె తిరుపతి మృతి బాధాకరమని అతని కుటుంబానికి అండగా ఉంటామని పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పాలకుర్తి మండలం వేమునూరు గ్రామంలో తిరుపతి కుటుంబాన్ని పరమార్శించి మాట్లాడారు. అనంతరం అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే చందర్ వెంట మాజీ సర్పంచ్ కోల లత, బిఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

# అనుమతి లేకుండా సభలు, ర్యాలీలకు నో..!

- జూన్ నెలంతా 30 పోలీస్ యాక్ట్ అమలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు :
- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి
- శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం : జిల్లా పోలీసు శాఖ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, జూన్ 1 : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటం, అనవసర గుమికూడింపులను నియంత్రిం చడం లక్ష్యంగా జూన్ 1 నుంచి 30 వరకు 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉం టుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, జిల్లా పరిధిలో ముందస్తు పోలీసు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం నిషేధించ బడిందన్నారు. ప్రజా జీవనానికి అంతరాయం కలిగించే లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రజల రక్షణ, సామాజిక ప్రశాంతత, ప్రజా ఆస్తుల సంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించి అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఎటువంటి మినహాయింపులు ఉండవని, కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. ఏదైనా ప్రజా కార్యక్రమం నిర్వహించాలనుకునే వ్యక్తులు, సంస్థలు లేదా రాజకీయ పార్టీలు ముందుగానే సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసి అనుమతి పొందాలని సూచించారు. ప్రజల సహకారంతోనే జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించగలమని, పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ సునిత రెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ చట్ట నిబంధనలను గౌరవించి పాటించాలని జిల్లా పోలీసు శాఖ కోరింది.

# ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు 'మేజిక్ రాజా'కు ఆహ్వానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కోల్ సిటీ (గోదావరిఖని), జూన్ 01: స్థానిక ప్రముఖ ఇంద్రజాలికుడు, కవి, కళాకారుడు, వ్యాఖ్యాత, వెంట్రిలాక్విస్ట్, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాకు 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో జూన్ 6, 7 తేదీల్లో ఈ మహాసభలు జరుగనున్నాయి. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయాలు, కళలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పే అక్షర మహోత్సవంగా ఈ సభలు రూపుదిద్దుకుంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసభల్లో దేశ, విదేశాల నుండి సాహిత్య, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు, భాషాభిమానులు పాల్గొననున్నారని, తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహోత్సవంగా ఇది అవతరించనుందని పేర్కొన్నారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా అత్యంత వైభవంగా జరగనున్న ఈ మహాసభల్లో కవితా పఠనం, ఇంద్రజాలం, మిమిక్రీ, వెంట్రిలాక్విజం ప్రదర్శనల విభాగాల్లో పాల్గొనాలని నిర్వాహకులు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రణాళికా అధికారి డా. టి.పార్థసారథి మేజిక్ రాజాను ఆహ్వానించారు. ఈ మేరకు రాజాకు డిజిటల్ ఆహ్వాన పత్రిక పంపించారు.



# సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చారిత్రాత్మక ఘట్టం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల సాకారమవుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు లక్ష ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా వనపర్తి పట్టణంలోని 12వ వార్డు రాజనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులు ఉమ్మాల చామంతి-రవి దంపతుల నూతన గృహాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒకే రోజు లక్ష ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవే శాలు జరుగుతున్నాయని, దీంతో వేలాది నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరు తోందని చెప్పారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com